నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం | 27 జనవరి 2024 | www.navatelangana.com

జహీరాబాద్ ఆర్డీఓకు ఉత్తమ సేవా అవార్డు



నవతెలంగాణ-జహీరాబాద్

ఇటీవలే జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వర్తించినందుకు ఆర్డిఓ వెంకటరెడ్డికి ఉత్తమ అవార్డు లభించింది. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆర్డీవోతో పాటు, జహీరాబాద్ తహశీల్దార్ రమేష్ ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. సిబ్బంది, ప్రజలు, వివిధ పార్టీల నాయకులందరీ సహకారంతోనే ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని.. ప్రజలకు ఇంకా మమేకమై సేవలు అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

కార్యకర్తలకు పార్టీ బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని పోచపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతడికి పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో.. అతడి కుటుంబ సభ్యులు మహమ్మద్ నదీమ్‌కు పార్టీ తరపున రూ.2లక్షల బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ నుంచి బీమా సౌకర్యం కల్పించి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షులు శంకర్, బీఆర్ఎస్ నాయకులు రజాక్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

- రామాయంపేటలో తలకిందులుగా, నిజాంపేటలో బీఆర్ఎస్ గద్దెపై ఎగరేసిన వైనం..



నవతెలంగాణ-రామాయంపేట, నిజాంపేట

మెదక్ జిల్లాలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. రామాయంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ బిక్షపతి జాతీయ జెండాను తలకిందులుగా ఎగిరేసారు. గమనించిన అధికారులు, జెండాను కిందికి దించి.. సరిచేసి తిరిగి ఎగరేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు రామాయంపేట సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.



నిజాంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ గద్దెపై జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా పార్టీ గద్దెపై జాతీయ జెండాను ఎగురవేయడం.. జాతీయ పతాకాన్ని అగౌరవపర్చడమే అని స్థానికులు మండిపడుతున్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నప్పటికీ నాయకులకు అవగాహన లేకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఫోటో పెట్టకపోవడం కూడా సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఎంపీ టికెట్ల కోసం పైరవీలు



అసెంబ్లీ ఎన్నికల్లో జెండాల బలం తప్ప జనం బలం లేదని తేలింది. అయినా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు లేకపోయినా సీట్ల కోసం పైరవీల జోరు కనిపిస్తుంది. ఎవరికి వారే ఎంపీ అభ్యర్థులమంటూ తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ అధ్యక్షుల చుట్టు చక్కర్లు కొడుతున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు నాయకులు ఎంపీగా పోటీ చేస్తున్నామంటూ ఫ్లెక్సీల బలం చూపుతున్నారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్న వైనం ఎంపీ టికెట్ల విషయంలోనూ తప్పదంటునే వేలం పాటలో పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. ఇతర పార్టీల నుంచి చేరిన వాళ్లంటూ ఒక గ్రూపు... మొదటి నుంచి పనిలో పనిచేస్తున్న వాళ్లో గ్రూపు...అటు ఇటు కాకుండా మేం సిద్ధాంతాన్ని నమ్ముకున్నామంటూ మరో గ్రూపు ఇలా మూడు నాలుగు గ్రూపులుగా నడుస్తున్న ఓ జాతీయ పార్టీలో జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని దబ్బులిచ్చి కొనుకున్నారంటూ ఆ పార్టీ వాళ్లే విమర్శిస్తున్న వైనం చూస్తున్నాం. ఇక ఎంపీ టికెట్ల పరిస్థితి ఏమిటో అర్థం కానిదేమీ కాదు.

- జహీరాబాద్ టికెట్‌పై జైపాల్‌రెడ్డి, భాస్కర్ ఆశలు
- మెదక్ బరిలో రఘునందన్, నరేందర్‌రెడ్డి కట్టీప్
- కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చుట్టు చక్కర్లు
- వివాదమవుతున్న సంగారెడ్డి అధ్యక్షురాలి నియామకం
- ఓట్లు లేకపోయినా సీట్ల పంచాయతీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ గత ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఓటమిని చవిచూశారు. మిగతా ఎనిమిది స్థానాల్లో నామమాత్రపు ఓట్లతోనే సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. ఆరు చోట్ల ఇతర పార్టీ నుంచి పార్టీ పిరాయించి వచ్చిన వాళ్లకే టికెట్లు ఇచ్చారు. రెండు చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మరో రెండు చోట్ల మాజీ ఎమ్మెల్యేలు పోటీ చేసి ఓడిపోయిన పరిస్థితి ఉంది. మూడు జిల్లాల్లోనూ పార్టీలో మూడు గ్రూపులున్నాయి. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుత అధ్యక్షుల అనుచరులుగా కొందరు, మాజీ అధ్యక్షుడి అనుచరులుగా మరికొందరు, మరో ముఖ్య నాయకుడి అనుచరులుగా ఇంకొదరు గ్రూపులుగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మూడు జిల్లాలకు పార్టీ అధ్యక్షులుగా కొత్త వాళ్లను నియమించారు. నియామకం జరిగి పదవి బాధ్యతలు చేపట్టకముందే వాళ్లపై తీవ్రమైన విమర్శలు ఆ పార్టీ నుంచే వచ్చాయి. సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని డబ్బులకు అమ్ముకున్నారంటూ నేరుగా ఆ పార్టీ వాళ్లే విమర్శలు చేయడం గమనార్హం. గత ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కాకుండా ఇతర పార్టీల కోసం పనిచేసిన కుటుంబానికి అధ్యక్ష పదవి ఇచ్చారంటూ పిర్యాదు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మేమంటే మేమంటూ ఫ్లెక్సీ బలాన్ని ప్రదర్శిస్తున్నారు.

జహీరాబాద్‌పై ముగ్గురి ఆశలు

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ముగ్గురు నాయకులు ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి పార్టీలో చేరిన జైపాల్‌రెడ్డి తనకు టికెట్ వస్తుందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. నియోజకవర్గం పరిధిలోని జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో ఫ్లెక్సీలు పెట్టి పబ్లిసిటీ పొందుతున్నారు. ఎంపీ టికెట్ ఇస్తామనే హామీ మీదనే ఆయన పార్టీలో చేరినట్లు చెబుతున్నారు. సదరు వ్యక్తి తండ్రి బాగారెడ్డి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారు. ఆయన పేరు కొడుకుకు కలిసొస్తుందని ఆయన అనుచరులు చెబుతున్నారు. మరో పక్క మాజీ ఎంపీ ఆలె నరేందర్ కొడుకు ఆలె భాస్కర్ పార్టీలో ఓబీసీ నాయకుడుగా ఉన్నారు. ఆయన సైతం జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేసుకుంటున్నారు. అనుచరులతో సమావేశాలేసి తనకు మద్దతుగా నిలవాలంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఆ పార్టీ కేంద్ర నాయకులు అమిషాతో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పుకుంటున్నారు. మరో పక్కన చీకోటి ప్రవీణ సైతం పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. పార్టీ గెలుపు కోసం తెగ పనిచేసిన తనకే టికెట్ ఇస్తారంటూ ఆయన కూడా ప్రచారం చేసుకుంటున్నారు. మరో పక్క పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలున్నందున అక్కడి నుంచి మరో నాయకుడు కూడా టికెట్ రేస్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా పోటీ చేసిన బాణాల లక్ష్మారెడ్డికి కేవలం 138947 ఓట్లు మాత్రమే వచ్చాయి. బీఆర్ఎస్‌కు 4.34 లక్షలు, కాంగ్రెస్‌కు 4.28 లక్షల ఓట్లు వచ్చాయి. కనీస ఓటు బ్యాంకు కూడా రాలేదు.

మెదక్ నుంచి ముగ్గురి ప్రయత్నాలు

మెదక్ ఎంపీ టికెట్ కోసం కూడా ముగ్గురు ప్రయత్నిస్తున్నారు. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉన్నారు. దుబ్బాక నుంచి 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత జరిగిన మెదక్ ఎంపీ ఎన్నికల్లో రఘునందన్‌రావు పోటీ చేశారు. ఆయనకు 201567 ఓట్లు మాత్రమే పొంది ఓటమి పాలయ్యారు. తర్వాత దుబ్బాకకు జరిగిన ఉప ఎన్నికల్లో వెయ్యి ఓట్ల మెజార్టీలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ చేతిలో ఓడిపోయారు. తిరిగి మెదక్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆయన సన్నద్ధమవుతున్నారు. మరో పక్క సంగారెడ్డి పార్టీ అధ్యక్షులుగా పనిచేసి ఇటీవల పదవి కోల్పోయిన నరేందర్‌రెడ్డి సైతం ఎంపీ టికెట్ కోరుతున్నారంటున్నారు. అందుకే ఆయన్ను అధ్యక్ష పదవి నుంచి తప్పించారంటున్నారు. కొండపాక మండలంలోని రాంపల్లికి చెందిన గురువారెడ్డి సైతం టికెట్ కోసం పైరవీలు చేస్తున్నారు.

సంగారెడ్డి అధ్యక్ష పదవిపై తీవ్ర విమర్శలు

సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలుగా గోదావరి నియామకమైంది. ఆమె నియామకం జరిగిన రోజున్నే ఆ పార్టీకి చెందిన వాళ్లే తీవ్రమైన విమర్శలు చేశారు. పటాన్‌చెరుకు చెందిన గోదావరి, తన భర్త అంజిరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరులో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గెలుపు కోసం పనిచేశారంట. సునీతా లక్ష్మారెడ్డి చుట్టం కావడం, మహిపాల్‌రెడ్డి తన సామాజిక కులం కావడంతో వాళ్లకు గోదావరి అంజిరెడ్డి సహకరించినట్లు ఆరోపణలున్నాయి. పటాన్‌చెరులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన నందీశ్వర్‌గౌడ్, నర్సాపూర్‌లో బీజేపీ అభ్యర్థి మురళీధర్‌కు వ్యతిరేకంగా అంజిరెడ్డి కుటుంబం పనిచేశారంటూ బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. ఇవే విషయాలతో పార్టీ అధ్యక్షునికి పిర్యాదు కూడా చేశారంటున్నారు. పార్టీ అధ్యక్ష పదవి చేపట్టిన వెంటనే గోదావరి అంజిరెడ్డి గ్రూపులు నడుపుతున్నారంటూ మరి కొందరు బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు.

ఘనంగా కౌన్సిలర్ చిట్టిబాబు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

నవతెలంగాణ-జోగిపేట

ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలను చేపడుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు) జన్మదిన వేడుకలను మండల ప్రజాప్రతినిధులతోపాటు కాంగ్రెస్ శ్రేణులు, వార్డ్ ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయనకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసం వద్ద కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసారు. స్థానిక ఎస్సీ, బీసీ బాలికల హాస్టల్లో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. జోగిపేట పట్టణ, వార్డు ప్రజలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అర్ధరాత్రి 12 గంటల సమయం దాటిన అనంతరం కాలనీలోని తన స్వగృహం చేరుకుని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై జన్మదిన వేడుకలకు సంబంధించి భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టారు.శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి చిట్టిబాబు ధన్యవాదాలు తెలిపారు.



ప్రగతి పథంలో పయణిద్దాం

- ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వల్లూరి క్రాంతి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తుందని, జిల్లాను ప్రగతి బాటలో నడిపేందుకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాధించడానికి సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి దిశలో పయనించేలా సమాజంలో అందరికీ సమన్యాయం చేకూరేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగం జనవరి 26 1950న అమల్లోకి వచ్చిందన్నారు. అనాటి నుంచి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ రచన చేసిన అంబేద్కర్ కమిటీ సభ్యుల్ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి అశువులు బాసిన ఎందరో మహనీయులకు ఈ సందర్భంగా నివాళ్లు అర్పిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించాక దేశం ప్రగతి పథకంలో పయనించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపల్పన చేసి అమలు చేస్తున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తుందన్నారు. అందులో ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత వంటి ఆరు గ్యారంటీల అమలు కార్యాచరణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి రోజూ 51 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందుతున్నారన్నారు. పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు, సేవలు అలందించాలనే ప్రధాన ధ్యేయంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. డబ్బులేదన్న కారణంగా వైద్యం అందక ప్రానాలు పోగొట్టుకునే పరిస్థితి ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీల్లో ఎవరికి ఏమి అవసరమో ఆ అవసరాన్ని తీర్చడానికి ప్రజా పాలన ద్వారా దరఖాస్తుల్నీ స్వీకరించారన్నారు. జిల్లాలో 391565 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నిటినీ ఆన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులకు ఆయా పథకాల కింద లబ్ధిచేరేలా చూస్తామన్నారు. జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా వైద్యం, విద్య, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన, మహిళా శిశుసంక్షేమం, తాగునీరు, పారిశుద్ధ్యం, పట్టణ సుందరీకరణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాదురి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పుట్టి అంజయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం అంజయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీకి అంజయ్య చేసిన సేవలను గుర్తుచేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన ఆశన్నగారి కిష్టరెడ్డి ఇంటికి వెళ్ళి.. ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అటు తర్వాత అదే గ్రామానికి చెందిన గాజుల ఖాజా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. పరామర్శలో ఆయన వెంట జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సర్పంచ్ జగదీశ్వర్ చారీ, వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, మునిగేపల్లి సర్పంచ్ నవాబ్ పటెల్, ఉపసర్పంచ్ రాంచందర్ రావు, గ్రామస్తులు కిష్టారెడ్డి, మక్బూల్, సాయిలు, హైమద్, రజాక్, వహబ్, కృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్న కేంద్రం

- కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ ఫిబ్రవరి 16న సమ్మె
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కార్మికుల నడ్డి విరుస్తున్నదని.. అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్స్ తెస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ తీరును నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక కార్మికుల సమ్మె నిర్వహించడం జరుగుతున్న దన్నారు. ఈ సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన మహీంద్రా అండ్ మహీంద్రా యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ.. కార్మికుల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కాడ్స్ తీసుకు వచ్చిందన్నారు. తద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. వెంటనే కార్మిక చట్టాలు రద్దు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేని పక్షంలో ఉత్పత్తిని స్తంభింపజేసి పెద్ద ఎత్తున ఆందోళన, ఉద్యమాలు, పోరాటాలు చేస్తామన్నారు. దేశంలో కేవలం పెట్టుబడిదారులే లేరని కార్మిక వర్గం కూడా ఉన్నారని, కార్మికులు ప్రజల కోసం పరిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడుదాల కొమ్ముకాయటం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, మహీంద్రాఅండ్‌మహీంద్రా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.మహిపాల్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థులు హాజరయ్యారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న 65 మంది విద్యార్థులకు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో 42 మంది బాలికలకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కలర్ పెన్సిల్ బాక్స్‌లను అందజేశారు. ఈ ఏడాది పది ఫలితాల్లో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.10,000లను తమ బ్యాచ్ తరపున ఆగస్ట్ 15 రోజున బహుకరిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లు అంజయ్య, విట్టల్, ఎస్ఓ దీపిక,పూర్వ విద్యార్థులు విట్టల్,నారాయణ, నరేష్, మొగులప్ప, శివ ప్రసాద్, జనార్ధన్,హన్మంత్ రావు,రమేష్, గోపాల్, సాయిరాం శెట్కార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్ మార్కెట్ తరహాలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పూర్వం ఉన్న కామధేనువు క్యాంటీన్‌ను విస్తరించి, అధునాతన హంగులతో సూపర్ మార్కెట్‌ను తలపించే విధంగా ఆధునీకరించి, గణతంత్ర దినోత్సవం రోజున క్యాంటీన్‌ను ప్రారంభించుకున్నట్లు చెప్పారు. ఈ క్యాంటీన్ ద్వారా సుమారుగా 20-40శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. అన్ని రకాల కిరాణ వస్తువులు ఈ క్యాంటిన్‌లో జిల్లా పోలీసులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఇంకా ఇతర వస్తువులు కావాల్సిన వారు నోటీస్ బోర్డులో రాసినట్లైతే.. వాటిని కూడా సమకూర్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. సెంట్రల్ పోలీస్ కాంటీన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా పోలీసులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ.. జిల్లా పోలీసు శాఖకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ డా.పి.అశోక్, అదనపు ఎస్పీ రాములు నాయక్, ఆర్‌డీఓ నగేష్, బాలాజీ, డీఎస్పీ శివలింగం, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్, రమేష్, ఇన్‌స్పెక్టర్, డీసీఆర్‌బీ, భాస్కర్, రవి, మహేష్ గౌడ్ ఇన్‌స్పెక్టర్, కంట్రోల్ రూమ్, ఆర్‌ఐలు రాజశేఖర్, రామరావ్, హన్మి రెడ్డి, కాంటీన్ ఇంచార్జ్ నరహరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం మరింత బాధ్యతను పెంచింది



నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గ పరిధిలోని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గం నుండి ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం జరిగిందని, ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. అనంతరం కళ్యాణ మండపం ఆవరణలో నూతనంగా నిర్మించిన సీసీ ఫ్లోరింగ్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, మున్నూరు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఆయిల్ ఫెడ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. టీఎస్ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. అత్యాధునిక టెకానలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుం దన్నారు. ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాకుండా.. రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుండే నేరుగా మార్కెట్‌లోకి పంపిస్తారన్నారు. దీనికి కావాల్సిన 4 మెగావాట్ల సెల్ఫ్ జనరేషన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. వాడిన నీటిని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా రీసైకిల్ చేసే పద్ధతిని ఇక్కడ పెట్టనున్నట్టు చెప్పారు. గత మూడేండ్ల క్రితం ఆయిల్ పామ్ పంటను పెట్టిన రైతుల నుంచి ఈ జూన్ వరకు పంట దిగుబడి రానుందన్నారు. రానున్న జూన్ మాసం అంటే 5 నెలల్లో పంట ఉత్పత్తి ప్రారంభం కానుందని దాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన ఆయిల్ పామ్‌కు సంబంధించి.. రవాణా ఖర్చును రైతుల వ్యవసాయ భూమి నుండి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వరకు పామయిల్ ఫ్యాక్టరీ నే చెల్లిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పై కూడా ఆయిల్ పామ్‌కు మెట్రిక్ టన్నుకు కనీసం రూ.15 వేలు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నామన్నారు. ఆ పైన కూడా మద్దతు ధర ఇస్తే ఇంకా బాగుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఇంపోర్ట్ డ్యూటీని తగ్గించడం వలన విదేశాల నుండి మన దేశానికి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతుందన్నారు. దీని ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని కోల్పోతున్నామన్నారు. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఆయిల్ పై సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ పామ్ కు ధర పెరిగి లాభం చేకూరుతుందన్నారు. పామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని జూన్ నుండే నర్మెటలో ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసి అశ్వరావుపేట కు పంపిస్తామన్నారు. సిద్దిపేటలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ కు చెందిన అధికారిని అపాయింట్ చేశామని, రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు చేస్తారన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా నాటు కోళ్లు, ఇతర పంటలను వేసుకొని అధిక ఆదాయం పొందాలన్నారు. ఆయిల్ ఫెడ్ అధికారులు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సోసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ అజీజ్, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమిస్తాం





నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డిలోని ఐటిఐ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు.. అలాగే మెదక్ పట్టణంలోనూ ట్రాక్టర్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనతంరం సంగారెడ్డిలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సభ నిర్వహించిన సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు రాజేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, టీఆర్ఎస్కేవీ జిల్లా అధ్యక్షులు శివకుమార్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి యాదవ రెడ్డి నాయకులు, జయరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సింలు, మెదక్‌లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి. పద్మ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం వేర్వేరుగా మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేండ్లు అవుతున్నా.. కార్మికుల, రైతుల, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని దుయ్యబట్టారు. అచ్చేదిన్ ఆయేగా, మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రతీయేడు రెండు కోట్ల ఉద్యోగాలు, పేద కుటుంబానికి రూ.15 లక్షలు అకౌంట్‌లో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని హామీలిచ్చి.. పదేండ్లు అవుతునాన నేటికీ అతీగతి లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను, సహజ వనరులను కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం అప్పనంగా అప్పజెప్పుతున్నదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. రైతులను మోసం చేసి నల్ల చట్టాలు తీస్తే.. రైతులు ఏడాది పోటు పోరాడి మోడీ మెడలు వంచినట్టు గుర్తు చేశారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని కూడా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మె, బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించి ఎక్కడికక్కడ దిగ్బంధం చేసి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీఐటీయూ నాయకులు ఎం.యాదగిరి ప్రవీణ్, బాబురావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఏఐటీయూసీ నాయకులు వెంకట్రాజ్యం, శివశంకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్, మాణిక్యం, కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు, మెదక్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, నాయకులు నాగరాజు, మహేందర్ రెడ్డి, నర్సమ్మ, సంతోష్, జగన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శనివారం | 27 జనవరి 2024 | www.navatelangana.com

దుబాయిలో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్నానికి చెందిన శ్రీలక్ష్మీ నర్సింహస్వామి (ఫ్రెండ్స్) అసోసియేషన్ మిత్రబృందం దుబాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పి. రాములు గౌడ్ మాట్లాడుతూ.. దుబాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉన్నదన్నారు. మన దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పడానికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శంకరి విజయేందర్ రెడ్డి, కోశాధికారి మంగళపర్తి వెంకటేశం, సలహాధారులు నాయికోటి రామప్ప, సభ్యులు అనంతరావ్ కులకర్ణి, పి.రాంగోపాల్, జి.వెంకన్న, యల్.మల్లేశం, వెంకటేశ్వర్ రావ్, ఆర్.ప్రభాకర్ రెడ్డి, జే.ప్రభాకర్, యస్.క్రిష్ణ లు పాల్గొన్నారు.

జోగిపేట ఎస్ఎస్‌కే సమాజ్ వద్ద జాతీయ జెండావిష్కరణ

నవతెలంగాణ-జోగిపేట



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జోగిపేట పట్టణంలోని శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కే సమాజ్) ఆధ్వర్యంలో స్థానిక సంఘం ఆవరణలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ, కోశాధికారి నందు కుమార్, సహాయ కోశాధికారి భాస్కర్, సంఘం సభ్యులు కిట్టు, శ్రీనివాస్, రవి, విట్టల్, మనోహర్, నాగేష్, వెంకట్, రాజేష్, మహిళ అధ్యక్షురాలు గీత, ప్రధాన కార్యదర్శి సునీత, సహాయ కోశాధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా























నవతెలంగాణ-సంగారెడ్డి

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్, జాతీయ జెండాను ఆవిష్కరించి.. సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి ప్రతీయేడు ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుతున్నట్టు తెలిపారు. రాజ్యాంగాన్ని అనుసరించే మనందరం ఈ విధంగా ఉద్యోగాలు చేసుకోగలుగుతున్నామన్నారు. ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరం ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు ముఖ్య కారణం రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలే అన్నారు. భారత దేశ ప్రగతికి తోడ్పడాలంటే బార్డర్‌కు వెళ్లి శత్రు దేశాలతో యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, మనకు కేటాయించి పనిని మనం సక్రమంగా నిర్వహిస్తే చాలు అన్నారు. భారత రాజ్యంగ రచనలో అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.పి.అశోక్, రమేష్ కుమార్, ఇ.కళ్యాణి అడ్మినిస్ట్రేటివ్ అధికారి, డీఎస్పీ సంగారెడ్డి, బాలాజీ, డీఎస్పీ శివలింగం, విజయ్ కృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్, రమేష్, ఇన్‌స్పెక్టర్, కిషోర్ ఇన్‌స్పెక్టర్, డీసీఆర్‌బీ భాస్కర్ ఇన్‌స్పెక్టర్, కంట్రోల్ రూమ్, ఆర్ఐలు రాజశేఖర్, రామరావు, సూపరింటెండెంట్‌లు అశోక్, వెంకటేశం, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ఎదుట పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ. విజయకుమార్ రెడ్డిజ్యోతి ప్రజ్వలన గావించి.. పూలమాలతో అలంకరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. కరుణాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ అధికారి గొడుగు వెంకటేశం పర్యవేక్షణలో విద్యార్థులు కవాతు చేసి అందరినీ అబ్బుర పరిచారు. అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిమనిషిలో దేశభక్తి, ఆత్మ గౌరవం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని, ప్రయివేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలో రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి.. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాణిక్యంతో కలిసి రమేష్ మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే విద్యా, వైద్య ఉద్యోగ కల్పన జరుగుతున్నదని.. రిజర్వేషన్లు అమలు అవుతున్నా యనాన్నరు. రాజ్యాంగం ద్వారానే పాలక వ్యవస్థ కొనసాగుతున్న దన్నారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతపరమైన కార్యాలపాలను భుజాన వేసుకొని లౌకిక విధానానికి తూట్లు పొడుస్తున్నదన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని భారత రాజ్యాంగం చెబుతుంటే.. పాలకులు మాత్రం అశాస్త్రీయ దృక్పథాన్ని మూఢనమ్మకాలను, మత విశ్వాసాలను పెంపొందిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ విద్యను ప్రయివేటుపరం చేస్తూ నిర్బంధ ఉచిత విద్యకు బీజేపీ సర్కార్ తూట్లు పొడిచిందని దుయ్యబట్టారు. దేశంలో విద్యా, వైద్యం, ఉద్యోగం కోసం రాజ్యాంగం పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, బాలరాజు, నాయకులు రవికుమార్ గౌడ్, శ్రీను, శ్రీకాంత్, అజయ్, హరీష్, శ్రీకాంత్, స్వప్న, సుహాసిని, సరస్వతి, సింధు, కేవీపీఎస్ జిల్లాఅధ్యక్షులు అశోక్, దత్తు,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ దీక్ష స్థల్ వద్ద జాతీయ పథకా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజేఏసీ చైర్మెన్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలు అర్హులకు అందేలా పరిపాలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ అధ్యక్షుడు తుల్జారెడ్డి, కో-కన్వీనర్ మల్లయ్య, బహుజన సంఘాల నాయకులు అనంతయ్య, లక్ష్మయ్య తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, కెంపుల రాజు, టీజేఏసీ కో ఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర, టీఎస్ఎఫ్ నాయకుడు వేణు గోపాల్, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పారిశ్రామికవాడలో శుక్రవారం 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పటాన్‌చెరు పట్టణంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, జీహెచ్ఎంసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైత్రి మైదానంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన పాఠశాలలకు ఎమ్మెల్యే సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ. 10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 41 పాఠశాలకు 5000 రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ భాస్కర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్ గ్రామపంచాయతీతో పాటు పలు కాలనీలతోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకు రాగా.. ఎన్ఎంఆర్ యువసేన తరపున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీ టీసీ సభ్యులు, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ఆశా వర్కర్లు,యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ప్రభుత్వ, ప్రవేట్, కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక మున్సిఫ్ కోర్టు వద్ద జడ్జి ధనలక్ష్మి, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డిఓ పాండు, తహసిల్దార్ వద్ద ఆంటోనీ, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మహేష్, అందోల్ పిఏసిఎస్ వద్ద అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సీఐ నాగరాజు, ఎక్సైజ్ వద్ద సీఐ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వద్ద కమిషనర్ తిరుపతి, ఎంపీపీ వద్ద ఎంపీడీవో సౌజన్య, ట్రాన్స్ కో వద్ద డీఈ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ వద్ద డిఇ శేషగిరిరావు, పిఆర్ వద్ద ఈ ఈ అంజయ్య, డిగ్రీ, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్‌లు రమేష్, రజిత, వెంకటేశం, ముదిరాజ్ సంఘం వద్ద అధ్యక్షులు శివశేఖర్, గుమస్తా సంఘం వద్ద అధ్యక్షులు శంకరయ్య, వ్యవసాయ శాఖ వద్ద ఏడీఏ అరుణ, చేనేత సంఘం వద్ద అధ్యక్షులు అశోక్, ఎస్ఎస్‌కే సమాజ్ వద్ద ఉపాధ్యక్షులు సంతోష్, మేరుసంఘం వద్ద శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఖేడ్ పట్టణంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి తన స్వగృహం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలో వివిధ పాఠశాల, కళాశాలల జెండావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ శెట్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, వినోద్ పటేల్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ సెట్కర్, శంకర్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక క్యాంపు కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌తో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు జాతీయ పతాకాన్ని ఎగర వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, హక్కుల సాధన కోసం ఎందరో మహనీయుల త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మహంకాల్ సుభాష్ గుప్తా, ముత్యాల చందు, మహమ్మద్ తంజీం, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, మాజీ కౌన్సిలర్లు మోతి రామ్, రాములు నేత ,అబ్దుల్లా, నామ రవి కిరణ్, జహంగీర్, యూనుస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా:సిద్దం. ఉజ్వల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పరిధిలోని లైఫ్ స్టైల్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి బాగారెడ్డి స్టేడియం వరకు తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డా:సిద్దం ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డీనేటర్ జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డిలు మాట్లాడుతూ.. నేడు యువతకు దేశం పట్ల ఉన్న గౌరవా న్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో 3 మీటర్ల పొడుగు గల త్రివర్ణ జెండానుఊరేగించడంతో యువతలో మరెంతో చైతన్యం కలుగుతుందన్నారు.

మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డీనేటర్ జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు,మాజీ ఎంపీటీసీలు, పట్టణ ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వెంకటరెడ్డి జెండా ఆవిష్కరించగా.. ఎమ్మెల్యే మాణిక్యరావు టీఎస్ఐడిసి మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం పాత మున్సిపాల్టీ భవనం దగ్గర గల గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బొల్లారం మున్సిపాల్టీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కీర్తిశేషులు మాజీ ఎంపీపీ టైగర్ వి.ప్రతాప్‌రెడ్డి విగ్రహం దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాత్కాలిక మున్సిపాల్టీ భవనంలో, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రయివేటు పాఠశాలలో, పీహెచ్‌సీ సెంటర్‌లో, 8వ వార్డ్ వైస్రాయ్ కాలనీలో చైర్ పర్సన్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. సెంట్ మరియా పాఠశాలలో ఈనెల 22న నిర్వహించిన రామాయణం కార్యక్రమంలో పాత్రలను పోషించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలోకమిషనర్ సంగారెడ్డి, మేనేజర్ నిర్మల రెడ్డి, కౌన్సిలర్లు వేణుగోపాల్‌రెడ్డి, బీంప్ప యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ రాధిక, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డ్ ఆఫీసర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మెప్మా కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలోని బాలాజీనగర్‌లో ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ఆదర్శాలు మరియు విశ్వాసాన్ని నిలబెట్టడానికి, స్ఫూర్తిని బలోపేతం చేయడానికి ప్రతిజ్ఞ చేసి, పునరుద్ఘాటిద్దామని పిలుపునిచ్చారు. జీఎంఆర్ యూత్ యువసేన సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్‌రెడ్డి పలు ప్రాంతాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మియాపూర్‌లోని ఉద్భవ్ హాస్పిటల్‌లో అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్భవ్ హాస్పిటల్ ప్రతినిధి వినోద్, రాజశేఖరరెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాల్టీలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కౌన్సిలర్లు హన్మంత్ రెడ్డి, నీహారిక రెడ్డి, గోపాలమ్మ, జయమ్మ, చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, కోప్షన్ సభ్యులు మనిమాల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బొల్లారం సీఐ నయిముద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గణతంత్ర దినోత్సవం యొక్క ఆవిష్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ప్రథమ, ద్వితీయ తృతీయ స్థాయి లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు, ఎస్ఐ దశరథ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత బస్తీలో బీజేపీ జిల్లా నాయకులు టీ.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు సమ్మయ్య,ప్రవీణ్, అనిల్, పవన్, మున్నా, నవీన్ బస్తి వాసులు పాల్గొన్నారు.

హత్నూర : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగాలు మరోలేనివని ఆల్ ఇండియా సమత సైనికల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ అన్నారు. మండలంలోని గుండ్ల మాచనూర్, వడ్డేపల్లి గ్రామాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం డా.బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. ఆయన సేవలను గుర్తు చేశారు. నిమ్న వర్గాల కొరకు ఆయన పోరాడిన విధానం,మరియు చేసిన సేవలు, ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచ్చ శశికళ సంజీవరావు హన్మం తరావు, హన్మంతరావు, ఇంద్రమ్మ, ముక్కగళ్ళ యాదయ్య శంకర్ శ్రీహరి వెంకటేష్ కృష్ణ మొగులయ్య మహేష్ రాజు అశోక్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన హత్నూరతో పాటు కాసాలా, దౌల్తాబాద్, మల్కాపూర్, కొన్యాల తదితర గ్రామాలతో ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల తహశీల్దార్ కార్యాలయంలో సంధ్యా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వావిలాల నరసింహులు, ఎంపీడీవో శారదా దేవి, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయా జెండాను ఎగురవేశారు.

సదాశివపేట : మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి.. మున్సిపల్ చైర్మెన్ జయమ్మ, వైస్ చైర్మెన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు, అధి కారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ వీరేశం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో పూజ మువ్వన్నెల జాతీయ పతాకనీ ఎగరవేయగా, ఎంపీపీ యాదమ్మ, సిడిపిఓ రేణుక, ఏ వో అనిత ,ఇతర అధికారులు గౌరవ వందనం చేశారు. సదాశివపేట పోలీస్ స్టేషన్లో సీఐ నవీన్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు,ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో ప్రమాదకరమైన మతోన్మాద ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా నిలబడాలంటే ఇండియా కూటమి మరింత బలపడాల్సిన అవసరం ఉందని.. ప్రజా సమస్యలకు పరిష్కారం లభించినప్పుడే నిజమైన స్వాతంత్రం అని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దీన్ అన్నారు. సదాశివపేటలోని పార్టీ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, పట్టణ కార్యదర్శి వినోద, నాయకులు ముస్తఫా, రమేష్, బజ్జమ్మ, పూలమ్మ, అనుసుజా తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంతరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ వేణు కుమార్, ఎస్సై విజయ రావు, ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద మేనేజర్ రాజు నాయక్, హిందూ జాగరణ సమితి వేదిక వద్ద వడ్ల ఆనంద్ చారి, పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎంపీపీ కార్యాలయం వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం ట్రై కలర్ బెలూన్లను ఆకాశంలోకి వదులుతూ గణతంత్ర దినోత్సవ సంబరాలను జరిపారు.

గుమ్మడిదల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై పండుగ వాతావరణంల నిర్వహించారు.

ఝరాసంగం : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, విద్యుత్ స్టేషన్, ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు బాలుర, బాలికల వసతి గృహాలు, పాఠశాలలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. ఎల్గోయి పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక, కళాప్రదర్శనలు, విద్యార్థినులు నాట్యప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

న్యాల్‌కల్ : హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో, మండల ప్రజాపరిషత్తులో, విద్యుత్, ఎంఈఓ కార్యాలయాల్లో, స్వామి నారాయణ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ కాలేజీలో, ప్రభుత్వ పాఠశాలలో, అన్ని గ్రామ పంచాయతీల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. కాగా ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేపట్టిన కళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లోసీఐ నోముల వెంకటేష్, ఎస్సై రాము నాయుడు, ఎంపీపీ అంజమ్మ, తహసీల్దార్ భాను కిరణ్, ఆయా శాఖల అధికారులు రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, లాల్‌సింగ్, విద్యుత్ ఏఈ అర్జున్, లావ ణ్య, మారుతీ రాథోడ్ , శ్రీనివాస్ జోషి, మండల నాయకులు నర సింహారెడ్డి, గౌసొద్దిన్, చంద్రన్న పాటిల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికారులు, పలు యువజన సంఘాల నాయకులు, పంచాయతీ కార్యాలయాల ముందు సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. పుల్కల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్సై క్రాంతి కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి, పాఠశాలల ఎదుట ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల ముందు వార్డెన్లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

వట్‌పల్లి : మండల పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో, మండలాభివృద్ధి, ఐకెపి కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. బూత్కూరు గ్రామంలో జర్నలిస్ట్ మోషే.. విద్యార్థులకు పరీక్షా ప్యాడులను విరాళంగా అందజేయగా.. ఎంపీపీ కృష్ణవేణి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టును ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అశోక్, వ్యవసాయఅధికారి రమేష్ చౌహన్, ఎస్సై కోటేశ్వరరావు, ఐకెపి ఏపీఎం చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట్ మండలాల్లోగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్హేర్ ఎంపీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎంపీపీ గుఱ్రపు సుశీల అంజయ్య ఆవిష్కరించారు. సిర్గాపూర్ ఎంపీడీవో కార్యాలయంపై ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంపీడీవో సుజాత, కల్హేర్‌లో ఇంచార్జ్ ఎంపీడీవో సంగ్రామ్, తహసీల్దార్ కార్యాలయల వద్ద ఎమ్మార్వో బాల శంకర్, పోలీస్ స్టేషన్లో కల్హేర్‌లో ఎస్సై వెంకటేశం, సిర్గాపూర్‌లో మహిపాల్‌రెడ్డి, సిర్గా పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, కల్హేర్ సిహెచ్సిలో డాక్టర్ అనిల్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామ గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను స్థానిక గ్రామ సర్పంచ్ జగదీశ్వరచారి ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సంజీవరావు పాటిల్ ఆవిష్కరించారు.

కోహిర్ : మండల కేంద్రంతోపాటు.. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ, రైతు వేదికలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గంజాయి పట్టివేత, ఒకరి అరెస్టు



నవతెలంగాణ-మెదక్

నిషేధిత గంజాయిని డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకున్న సంఘటన శుక్రవారం మెదక్ పట్టణంలో చోటు చేసుకు ంది. ఎక్సైజ్ ఈఎస్ అబ్దుల్ రజాక్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణం లోని రాంనగర్ ప్రాంతంలో నివసిస్తున్న ఎండి పాషా ఇంట్లో విశ్వసనీయ సమాచారం మేరకు పీఅండ్ ఈఐ నరేందర్ దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో 150 గ్రాముల ఎండు గంజాయి, 03 గంజాయి మొక్కలను గుర్తించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని నిందితుడిని మెదక్ ఎస్‌హెచ్ఓకు అప్పగించి న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించి మెదక్ సబ్ జైల్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో చంద్రయ్య, ఎల్లయ్య కె.రాజు, నరేష్, హరీష్, నవీన్, రవి పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంతోపాటు వివిధ గ్రామాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్ట్ వద్ద న్యాయమూర్తి కె అనిత, ఆర్డీవో కార్యాలయ వద్ద ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కమలాద్రి, పోలీస్ స్టేషన్లో సిఐ షేక్ లాల్ మదర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ సీఐ పద్మ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతి రాజ్ కార్యాలయంలో ఏఈ స్వామి దాస్, ఐసిడిఎస్ కార్యాలయ వద్ద సిడిపిఓ హిమా భార్గవి, ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, నాయకులు మన్సూర్, బోగచంద్రశేఖర్, సత్యం గౌడ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న తహసిల్దార్, అగ్రికల్చర్ ఏవో



నవతెలంగాణ-హవెలిఘనాపూర్

75 భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల తహసిల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగమాధురికి మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రశంసా పత్రాలు అందజేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్‌లోని పరేడ్ గ్రౌండ్లో వారు ప్రశంసాత్రాత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగంలో క్రమశిక్షణతో విధి నిర్వహణ చేసిన అధికారులను గుర్తించి వారిని ప్రోత్సహించి ప్రశంసా పత్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భ ంగా జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ ఎస్పీ బాలస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ సేవలు అందించినందుకు సేవా పథకాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

పోలీసు విధి నిర్వహణలో సమర్థవంతంగా ఉత్తమ సేవలందించినందుకు వెల్దుర్తి పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వాసు రామ్ నాయక్, కానిస్టేబుల్ డి రామయ్యలు సేవా పథకాలు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ, జెడ్పి చైర్ పర్సన్ హేమలత చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకాలను అందుకున్నారని ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఏ ఉద్యోగం అయిన విధి నిర్వహణలో సమర్థవంతంగా క్రమశిక్షణగా విధులు నిర్వహిస్తే పై అధికారుల మనలను పొందవచ్చన్నారు. వెల్దుర్తి పోలీస్ సిబ్బందికి రెండు సేవా పథకాలు రావడం గర్వకారణమన్నారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధురాలు ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం శామ్నాపూర్ గ్రామానికి చెందిన చింతల దుర్గవ్వ (70) బావిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేది. జీవితంపై విరక్తి చెంది గ్రామంలో ఉన్న సర్కారు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి కొడుకు చింతల బైరయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ రాజు తెలిపారు.

తల్లి శవాన్ని చూసి కుమారుడికి గుండెపోటు

తన తల్లి బోరుబావిలో పడి మృతి చెంది విషయాన్ని తెలుసుకున్న కుమారుడు బైరయ్యకు గుండెపోటు వచ్చింది. దీంతో అక్కడే గమనించిన ఏఎస్ఐ రాజు మృతురాలి కుమారుడు భైరయ్యకు సిపిఆర్ శస్త్ర చికిత్స చేసి కాపాడినట్లు తెలిపారు. తల్లి మరణంతో గుండెపోటుకు గురి కావడం వల్ల వారి కుటుంబంలో మరో పెద్ద దిక్కును కోల్పోయే ప్రమాదం నుంచి కాపాడడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఏఎస్ఐ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-వెల్దుర్తి

గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో ఎలుకపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఎలుక పల్లె గ్రామానికి చెందిన కాణిక వెంకటి (40) సంవత్సరాలు గత కొంతకాలంగా భార్యా కొడుకు తండ్రి వెంకటిల మధ్య గొడవలు జరుగుతుండేవన్నారు. వెంకటి మనస్థాపానికి గురై ఎవరు లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మధుసూదన్ గౌడ్ శవ పంచానామా నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య కొడుకు ఉన్నట్లు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-నార్సింగి



గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శంఖాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా యువకులకు క్రికెట్, వాలీ బాల్ టోర్నమెంట్ లను నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం విజేతలకు మోమెంటోలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలకు సుజాత శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

గోమాత ముక్కోటి దేవతలతో సమానం

ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

గోమాత ముక్కోటి దేవతలతో సమానమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలం తిమ్మాపూ ర్‌లో శ్రీకరి సేవాసమితి వృద్ధ గోశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. సునీతా రెడ్డి మాట్లాడుతూ గోశాలకు సేవ చేయటం అంటే పూర్వజన్మలో జన్మ సుకృతం లాంటిదన్నారు. గోమాతకు పూజ చేస్తే పాపాలు తొలగిపోయి పుణ్య ఫలాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న సమయంలోనే గోమాత దర్శనం చేసుకోవటం సంతోషకరమన్నారు. గోవు ఉంటే ఆరోగ్యం లభిస్తుందన్న ఆలోచన అందరం గమనించాలన్నారు. ప్రస్తుతం గోవులను సంరక్షించడంలో ఎంతోమంది వెనుకంజ వేస్తున్నారు కానీ గోవులను పూజ చేసుకొని సంరక్షిస్తే తనకంటూ మంచి పుణ్యంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఇలాంటి గోశాల ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు తమ వంతు సహాయంగా గోశాలకు సహాయం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోశాల ఫౌండర్ బ్రహ్మశ్రీ దుర్గిళ్ల దిలీప్ శర్మ, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, సార్ రామా గౌడ్, కిషోర్ గౌడ్, రాజు, ప్రతాప్ గౌడ్, లింగం గౌడ్,ప్రవీణ్, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు













నవతెలంగాణ-మెదక్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్యే రోహిత్ రావుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్లాస్టిక్ రహిత రిపబ్లిక్ డేను ఏర్పాటుచేసిన వేడుకల్లో కలెక్టర్ మాట్లాడుతూ దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని లిఖించుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే తపనతో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు హామీ ఇచ్చి, రెండు గ్యారంటీలను ఇప్పటికే నెరవేర్చిందన్నారు. ప్రజలకు చేరువగా ప్రజాపాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజలవద్దకే పాలన తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కరించడం కొరకు ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటుచేసి గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీల వారీగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలో మెదక్ డిపో రోజుకు 34010 వేల మంది, నర్సాపూర్ 80129 మంది, జిల్లాలో 62500 మంది 9 రూట్లలో 103 బస్సులు లలో ప్రయాణ సౌకర్యంతో మహిళలు ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణించారన్నారు. మహాలక్ష్మి ప్రతి నెల ఆర్థిక సహాయం కోసం 187883, వంట గ్యాస్ సబ్సిడీకి 19,5377 దరఖాస్తులు స్వీకరించామన్నారు. రైతు భరోసా పథకం కింద 145777 , వ్యవసాయ కూలీ పథకం కింద 6,579 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు 1,93,169, తెలంగాణ అమరవీరుల, తెలంగాణ ఉద్యమకారుల కొరకు 405 దరఖాస్తులు, గృహ జ్యోతి కొరకు 1,74,016, చేయూతలలో దివ్యంగుల పెన్షన్ కొరకు 4685, ఇతర పెన్షన్ల కొరకు 46,960 దరఖాస్తులు ప్రజా పాలన కార్యక్రమంలో 2,25,860 కంప్యూటరికరణ చేశామన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలో 50,032 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు మద్దతు ధర ఈ వాన కాలం 2023-24 లో 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 3,28,718 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మద్దతు ధరతో 78,552 రైతుల నుంచి కొనుగోలు చేసి రూ .724 కోట్ల 17 లక్షలను చెల్లించడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 126 రకాల వ్యాధులకు జీవిత కాలం మందులు ఉచితంగా ఇవ్వబడుతున్నట్లు వివరించారు. విద్యరంగంలో జిల్లాలో 10 వ తరగతి విద్యార్థులు 2023-24వ విద్యా సంవత్సరానికి 10,300 మంది, ఇంటర్ లో 13,159 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను సబ్జెక్ట్ల వారీగా బోధిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.

అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరింపజేశాయి. ప్రజాపాలన, ప్లాస్టిక్ నిర్మూలన, రాజీవ్ ఆరోగ్యశ్రీ, పోచారం అభయ అరణ్యంలో పక్షిజాతులు, పట్టణ పేదరిక నిర్మూలన, వృత్తినైపుణ్యా శిక్షణ, ఓటర్ల చైతన్య రథం వంటి పతకాలకు సంబంధించిన శకటాలను ఏర్పాటుచేశారు. అనంతరం శాసన సభ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో చిత్తశుద్ధితో పనిచేసిన అధికారులకు, ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ బాలస్వామిలు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి లక్ష్మీశారద, అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, రమేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డిఓలు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

75 గణతంత్ర దినోత్సవ వేడుకలను తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే విద్యార్థుల ర్యాలీలతో వెళ్లి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ కుల సంఘాలు, కార్మిక సంఘాల వద్ద త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పి కార్యాలయం వద్ద డీఎస్పి యాదగిరిరెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ విజయలక్ష్మి, పీఏసీఎస్ సొసైటీ వద్ద పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో అరుంధతి, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, కమ్యునిటీ ఆసుపత్రి వద్ద డాక్టర్ అమర్‌సింగ్, ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీకాంత్, పశువైద్య ఆసుపత్రి వద్ద డాక్టర్ లక్ష్మి,, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వద్ద అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి విద్యాసాగర్‌లతో పాటు వివిధ కుల కార్మిక సంఘాల వద్ద అధ్యక్షులు జాతీయ పతాకాలను ఎరుగురవేశారు. అలాగే మనోహరాబాద్ మండలంలోని మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో యాదగిరిరెడ్డి, పోలీస్టేషన్‌లో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామ పంచాయతీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాల వద్ద అధ్యక్షులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేట్ కార్యాలయాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జగదీష్ చారి , ముస్లింల మదరసాలలో జనాబ్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి నర్సింలు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల చేత వేషధారణ వేయించి దేశభక్తి గురించి నృత్యాలు చేయించారు. ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న పంజా మహేందర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు విషయంలో జాగ్రత్త పడాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలవుతుందన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలను ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండల్ రెడ్డి, ఎంపీటీసీలు గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఉపసర్పంచ్ బాబు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల వద్ద అధికారులు, సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నార్సింగి మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎర్రం అశోక్ గుప్తా జాతీయ జెండా ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చిందం సబిత రవీందర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అహ్మద్ మోహిఉద్దీన్, ఐకెపి వద్ద ఏపీఎం అశోక్, అంబేద్కర్ విగ్రహం వద్ద వార్డు సభ్యుడు జీవన్, ప్రాథమిక సహకార సంఘం వద్ద చైర్మన్ శంకర్ గౌడ్, ఆర్య వైశ్య సంఘం వద్ద అధ్యక్షుడు శ్రావణ్ కుమార్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శేరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చేప్యాల మల్లేశం, నర్సంపల్లి పెద్ద తాండలో సర్పంచ్ ఛత్రియా నాయక్, జాప్తి శివునూర్‌లో సర్పంచ్ షేక్ షరీఫ్, శంఖాపూర్‌లో సర్పంచ్ సుజాత శ్రీనివాస్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో ఆనంద్ మేరీ, ఎంపీఓ నరేష్, నార్సింగి పంచాయితీ సెక్రెటరీ వెంకటేష్, టిఏ లు రాజేష్, స్వామి, ఐకెపి సీసీ లు శంకర్, సుల్తానా, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు సత్యనారాయణ, సంతోష, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో అన్ని గ్రామపంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాసాయిపేట వెల్దుర్తి మండలాల గ్రామపంచాయతీలో మాసాయిపేట సర్పంచి మధుసూదన్ రెడ్డి, వెల్దుర్తి సర్పంచి భాగ్యలక్ష్మి జాతీయ జెండా ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్ జ్ఞానజ్యోతి వెల్దుర్తి తహసిల్దార్ తులసి రామ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ గౌడ్, పిఏసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ అనంతరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కస్తూరిబా బాలికల పాఠశాలలో స్పెషల్ అధికారి ఫాతిమా, వెటర్నరీ కార్యాలయంలో రేఖ ఆయా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు జాతీయ జెండా ఎగరవేశారు. గత రెండు రోజుల నుంచి జరిగిన ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కళా ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు తల్లిదండ్రులు యువజన సంఘాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

మండలంలో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఎంపీడీవో శ్రీరామ్, తహసీల్దార్ నారాయణ, నయాబ్ తాసిల్దార్ ప్రభాకర్, ఏపీవో రాజ్ కుమార్, ఎంపీటీసీలు అర్చన శ్రీనివాస్ స్వప్న దుర్గారావు, సర్పంచులు యామి రెడ్డి, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మంద శ్రీహరి, సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద గియస్ ఉన్నసాబేగం , ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం లక్ష్మీనరసమ్మ రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి శోభ, వ్యవసాయ మార్కెట్ వద్ద కార్యదర్శి మధురిక, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , బ్రిలియంట్ పాఠశాలలో కృష్ణ కుమార్, జెండాను ఎగరవేశారు. పలు పాఠశాలలో విద్యార్థులచే వేషధారణలు, నృత్యాలు, నాట్యాలు ప్రజలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహావీర్ ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాలను సాధించినట్లయితే విదేశాలలో ఉద్యోగాలు సాధించవచ్చని, ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

పట్టణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎన్‌సిసి లెఫ్టినెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన పరేడ్‌లో ఎన్‌సిసి విద్యార్థుల చేత ప్రిన్సిపల్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. కళాశాల ఎన్‌సిసి క్యాడెట్ శ్రీకాంత్‌ను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ వేడుకలలో అధ్యాపకులు సింహారెడ్డి, గణపతి, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ దినకర్, శరత్ రెడ్డి, అన్నపూర్ణ, సురేందర్ రావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో..

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లక్ష్మీ శారద మెదక్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ని ప్రారంభించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అనేది 4 విభాగాలుగా పని చేస్తుందని వివరించారు. ఉచిత న్యాయ సహాయం అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జూనియర్ సివిల్ జడ్జి రిటా లాల్చంద్, మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ కల్పన, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిసా బేగం, ప్యానల్ అడ్వకేట్ కరుణాకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మెదక్ సిద్ధాగౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిద్ధిరాములు, షర్మిల, ఆర్ఎంవో తిరుమలేష్, పెడియట్రీషియన్, టౌన్ సిఐ వెంకటేశం, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, హాస్పిటల్ స్టాఫ్ సుధాకర్, హెడ్ నర్స్ సరళ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ జానకిరామ్ సాగర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ మున్సిపల్‌లో అవిశ్వాస సెగ

- ఒక్కటైన పది మంది కౌన్సిలర్లు
- అవిశ్వాసానికి తగ్గిన మరో కౌన్సిలర్
- శిబిరాలకు వెళ్లిన ఇరువర్గాలు



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ మున్సిపల్‌లో అవిశ్వాస సెగ నెలకొంది. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వానికి కౌన్సిలర్లు ఏకమైనట్టు తెలిసింది. తూప్రాన్ మున్సిపల్‌లో మొత్తం 16 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాసానికి మొత్తం 11 మంది కౌన్సిలర్లు అవసరం కాగా పది మంది ఒక వైపు ఉండగా మరో ఆరుగురు చైర్మన్ వైపు ఉండిపోయారు. దాంతో ఇరు వర్గాల కౌన్సిలర్లు క్యాంపులలోకి వెళ్లి మరో కౌన్సిలర్ కోసం వేచి చూస్తున్నట్టు తెలిసింది. తూప్రాన్ మున్సిపల్‌గా నూతనంగా ఏర్పడగా, మొదటి సారి ఏర్పడిని మున్సిపల్‌లో అవిశ్వాసం పెట్టడం చర్చనీయాంశంగా మారింది. తూప్రాన్ మున్సిపల్‌లో మొత్తం 16 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో ఒకరు మున్సిపల్ చైర్మన్‌గా బొంది రాఘవెందర్‌గౌడ్ ఎన్నియ్యారు. కాగా ఎన్నికైననాటి నుంచి చైర్మన్ రాఘవెందర్‌గౌడ్ ఒంటెద్దు పోకడలతో కౌన్సిలర్లను కూడా లెక్క చేయక పోవడంతో గత కొద్ది రోజుల నుంచి కౌన్సిలర్లలో అసమ్మతి పెరిగిపోయింది. అవిశ్వాసం పెట్టడానికి నాలుగు సంవత్సరాలు పూర్తి కావాల్సి ఉండడంతో ఇప్పటి వరకు కౌన్సిలర్లు వేచిచూశారు. కాగా ఒక వైపు రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోవడంతో కౌన్సిలర్లు ఏకమయ్యారు. ఇప్పటి వరకు మున్సిపల్ చైర్మన్‌కు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ అండ ఉండడంతో చైర్మన్ ఆడిందే ఆటగా నడిపించారని ప్రచారం జరిగింది. ఇక ప్రభుత్వం మారడంతో కౌన్సిలర్లు ఏకమై చైర్మన్‌పై అవిశ్వానికి సిద్ధమైనట్లు తెలిసింది. కాగా అవిశ్వాసానికి మొత్తం 11 కోరం అవసరం కావడంతో క్యాంపులోకి వెళ్లిన వారిలో పది మంది కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు. అందులో ఆర్ శ్రీశైలంగౌడ్, పల్లెర్ల జ్యోతి రవిందర్‌గుప్త, మామిండ్ల జ్యోతి కృష్ణ, జమాల్‌పూర్ నర్సోజి లక్ష్మిబాయి, నందాల శ్రీనివాస్, రాజు, జిన్న భగవాన్‌రెడ్డి, చెలిమెల ప్రియాంక, రవిందర్‌రెడ్డి, కొడిప్యాక నారాయణగుప్తలు ఉండగా చైర్మన్ బొంది రాఘవెందర్‌తో కలిపి మామిడి వెంకటేష్, లావణ్య దుర్గారెడ్డి, బొంది అరుణ వెంకట్‌గౌడ్, తలారి పద్మ మల్లేష్, ఉమా సత్యలింగంలతో కలిసి ఆరుగురు ఉన్నారు. కాగా అవిశ్వాసం పెట్టడానికి 11 మంది కౌన్సిలర్లు అవసరం ఉండడంతో ఇంకొక కౌన్సిలర్ కోసం వేచి ఉన్నట్టు తెలిపారు. అంతవరకు ఇరు వర్గాల వారు క్యాంపులలోనే ఉన్నట్టు తెలిసింది. చైర్మన్ వర్గంలోని ఆరుగురు కలిసి ఇప్పటికే మాజీ మంత్రి హరీష్‌రావ్‌ను కలిసినట్టు తెలిసింది. ప్రభుత్వం మారడంతో తూప్రాన్ మున్సిపల్ రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది. అవిశ్వాస ఘట్టం ఎక్కడి చేరుతుందో క్యాంపు రాజకీయాలు ఎంత వరకు సఫలమవుతాయో వేచిచూడాల్సిందే.

రాజ్యాంగం భారత దేశానికి దిక్సూచి..

నవతెలంగాణ-బెజ్జంకి



డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశానికి దిక్సూచివంటిందని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైన ఉందని స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముత్తన్నపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేశ్ కుమార్, జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి హజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం సభ్యులను, పాఠశాల బోధన సిబ్బంది, అంగన్వాడి, పంచాయతీ పారిశుధ్య సిబ్బందిని స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా పర్శరాములు

నవతెలంగాణ-బెజ్జంకి



కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఇస్కిల్ల పర్శరాములు నియామకమైనట్టు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి రత్నాకర్ రెడ్డి పర్శరాములుకు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పర్శరాములు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద రత్నాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్, నాయకులు లింగాల శ్రీనివాస్, మాంకాల ప్రవీణ్, గూడెల్లి శ్రీకాంత్, బోనగం రాజేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితరులు హజరయ్యారు.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వందేమాతరం..వందేమాతరం జాతీయ గీతం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల నినాదాలతో మారుమ్రోగింది. సంస్కృతములో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతం దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమంలో భారతీయుల జాతీయతా భావాలను, రాజకీయ చైతన్యాన్ని ఇనుమడింపజేసింది. సుప్తచేతనావస్థితిలో ఉన్న జాతిని మేల్కొలిపి స్వాతంత్ర్య పోరాటానికి సంసిద్ధులను చేసి స్వాతంత్ర్య జాతీయోద్యమ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోయి స్వాతంత్ర్యం సిద్ధించింది. అనాడు సాదించిన స్వాతంత్ర్య ఫలాలు పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చిన రోజును భారతదేశం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము.







నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాసంఘాల కార్యాలయం వద్ద సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామన్ గోపాలస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ప్రజాసంఘాల కార్యాలయం నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, ప్రజా సమస్యల పరిష్కరించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వద్ద రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, యాజమాన్యాలకు ఉపయోగపడుతుందన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నారన్నారు. వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కిరణ్, ప్రజా సంఘాల నాయకులు చల్లారపు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, కొండం సంజీవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజల అభివృద్ధి, సంక్షేమ కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమంలో తీసుకొచ్చారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనంను స్వీకరించి జిల్లా ప్రజలనుదేశించి ప్రసంగించారు. ఇప్పటికే టిఎస్ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంలో జిల్లాలోని మహిళలు పథకం ప్రారంభమైన 9 డిసెంబర్ 2023 నుంచి నేటి వరకు సుమారు 33 లక్షల మంది ఈ అవకాశం వినియోగించుకున్నారన్నారు. 10 లక్షల రూపాయల వరకు పెంచిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగదాయకమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ ఎంసాన్ పల్లి, ప్రభుత్వ బాలికల హై స్కూల్ సిద్దిపేట, రాఘవపూర్ కేజీబీవీ విద్యార్థులు దేశభక్తి గేయాలపై చేసిన డాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్‌లు గరీమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థులు జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట లాల్ కామన్, సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సుధీర్ బాబు,రైతు వేదికలో ఏవో రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత, మద్దూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, గాంధీ దగ్గర ఎంపీటీసీ బొప్ప కనకమ్మ, అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు మండలాధ్యక్షుడు బొప్ప నాగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మంగరాజు, మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపల్ వెంకన్న, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ స్వప్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య నందన బోయిన నరసింహులు, గూళ్ళ సత్య కళ ఆనందం, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిల్లాని, పిఏసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ సాయిలు, నీల బాలకృష్ణ, బోయిని రాంబాబు, బోయిని మనోహర్, కాంగ్రెస్ నాయకులు బూరుగు రాజు, నీరటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ పోతరాజు మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అయా పాఠశాలల విద్యార్థులు గణతంత్ర దినోత్సవ ర్యాలీలో స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుల వేషధారణలు ప్రత్యేకార్షణగా నిలిచాయి. తహసీల్, ఎంపీడీఓ, ఎంఈఓ, పోలీస్ స్టేషన్, ఆరోగ్య కేంద్రం, పశువైద్యాశాల కార్యాలయాల్లో తహసిల్దార్ ఎర్రోల్ల శ్యామ్, ఎంపీడీఓ దమ్మని రాము, ఎంఈఓ పావని, ఎస్ఐ నరేందర్ రెడ్డి, వైద్యాధికారి వినోద్ బాబ్జీ, పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యలయంలో సర్పంచ్ ద్యావనపల్లి మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, ఆయా పాఠశాలల బోధన సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హజరయ్యారు.

నవతెలంగాణ-నంగునూరు

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంగునూరు గ్రామపంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గాంధీ విగ్రహం వద్ద ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, సామాజిక ఆసుపత్రి వద్ద డాక్టర్ రాకేష్, సొసైటీ కార్యాలయం ముందు చైర్మెన్ కోల రమేష్ గౌడ్, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ దేశి రెడ్డి, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, ఆటో యూనియన్ వద్ద రాజగోపాల్ పేట ఎస్సై మోహన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం ఆంజనేయులు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్. అనిల్ కుమార్, అదే విధంగా వివిధ కుల సంఘాల వద్ద అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా పార్టీ కార్యాలయాల వద్ద అధ్యక్షులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అత్తు ఇమామ్, బొమ్మల యాదగిరి, దరిపల్లి చంద్రం, సూర్య వర్మ మార్క సతీష్ గౌడ్, గంప మహేందర్, లక్ష్మి , దాసరి రాజు, గయాజుద్దీన్, మధు, మజార్ మాలిక్, అయ్యూబ్, రాశాద్, ఇస్మాయిల్, ఎల్లవ్వ, రజిని, స్రవంతి, కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

ప్రాథమిక పాఠశాల సంగాపూర్‌లో గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఇన్ ప్రధానోపాధ్యాయులు మదనాల శ్యామల ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రభాతభేరి చేయిస్తూ సంగాపూర్‌లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వీధి వీధి తిరిగారు. విద్యార్థుల వేషధారణతో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలను విద్యార్థులు ఆకర్షించారు. భరతమాత, గాంధీ, అంబేద్కర్, నెహ్రూ, చాకలి ఐలమ్మ, సివి రామన్, మదర్ తెరిసా, డాక్టర్, నర్స్ పాత్రలలో సంగాపూర్ ప్రజలను ఆకట్టుకున్నారు. పాటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మంచి వేషధారణ ధరించిన విద్యార్థులందరికీ ప్రధానోపాధ్యాయులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధునాల శ్యామల, ఉపాధ్యాయులు పి. నరసింహులు, నరసయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం దుబ్బాకలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆవిష్కరించారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఈ యాదగిరి, కృష్ణమాచార్య, మెప్మా ఆర్పీ రేణుక, ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ, ఎంపీడీవో భాస్కర శర్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభించిన మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని పాలమాకుల టీహెచ్ఆర్ సేన ఆధ్వర్యంలో టీహెచ్ఆర్ వాలీబాల్ సెకండ్ సెషన్ టోర్నమెంటును మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శుక్రవారం ప్రారంభించారు. యువకులను ఉత్సాహ పరిచేందుకు కొద్దిసేపు వాలీబాల్ క్రీడలను ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మెన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పంగ కుమారస్వామి, ఎంపీటీసీ తులసీ పరమేశ్వర్, ఉపసర్పంచ్ ఓజాలు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వేల్పుల ఐలయ్య యాదవ్, నరేష్, రవి, కనకరాజు, నాయకులు, యువత, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ 2024 డైరీ, క్యాలెండర్‌ను గజ్వేల్ డిఈ ఆఫీస్‌లో డీఈ భాను ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడిఈ జగదీష్ , ములుగు ఏడిఈ శ్రీనివాస్, ఏఈలు మారుతి, బాబయ్య, యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి సధాకర్, డివిజన్ కోశాధికారి యాదగిరి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాదగిరి గౌడ్, డివిజన్ నాయకులు చంద్ర రెడ్డి, చంద్రం అమీర్, ప్రవీణ్ పాష, కర్ణాకర్, బాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, నర్సింలు, భాను, నదీమ్, ఖలీల్, దేవదాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ వస్తువుల ప్రదర్శన

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సంకల్పంతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ద్యావనపల్లి మంజుల అధ్వర్యంలో స్టీల్ వస్తువుల ప్రదర్శన చేపట్టారు. అందరూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సర్పంచ్ మంజుల ప్రజలకు సూచించారు. పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు హజరయ్యారు.

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 6, 7వ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆలేటి రవి తన సొంత ఖర్చులతో డిక్షనరీలను సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండా

నవతెలంగాణ-గజ్వేల్



భారత జాతీయ జెండాను పప్పు దినుసులు ఉపయోగించి అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండాను శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అద్భుతంగా తన చేతిలో చిత్రించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రకాల పప్పు దినుసులు ఎర్రపప్పు, బియ్యం, పేసర్లు జెండా కర్రకు అవాలను ఉపయోగించానని చెప్పారు.

ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది



నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వము తూచా తప్పకుండా అమలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం కుకునూరు పల్లిలో మాజీ సర్పంచ్ ఐలం యాదవ్‌తో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు అవుతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌కు రెండు పాఠశాలలు ఎంపిక

డీఈఓ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు సిద్దిపేట జిల్లా నుంచి రెండు పాఠశాలలు రూపొందించిన ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రస్థాయికి 10 పాఠశాలలు రూపొందించిన ప్రాజెక్టులను పంపించడం జరిగిందని తెలిపారు. 10 ప్రాజెక్టులలో జిల్లా నుంచి రెండు పాఠశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు తమ సత్తా చాటి దక్షిణ భారతదేశ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎన్నిక కావడం జరిగిందన్నారు. జెడ్పిహెచ్ఎస్ దామరకుంట పాఠశాల విద్యార్థి సుష్మ, సిద్దిపేటకు చెందిన స్ప్రింగ్ డయల్స్ హై స్కూల్ విద్యార్థి రితేష్‌లు ఎంపికైనట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ సైన్స్ ప్రదర్శనకు ఎన్నికైన పాఠశాలల గైడ్ టీచర్స్ చిన్న బ్రహ్మయ్య, కృష్ణ కుమార్, విద్యార్థులను అభినందించారు.

అవార్డు గ్రహీతను సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన చామంతుల అనిల్ కుమార్ పాడి స్పేరింగ్ వేడర్‌ను ఆవిష్కరించడంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ అవార్డు పొందారు. దీంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బద్దిపడగా లలిత కృష్ణారెడ్డి, చామంతల అనిల్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ వరి నాటు వేసిన అనంతరం ముదురు తీసేందుకు పాడి స్పేరింగ్ వేడర్ తయారు చేయడంతో అతనికి తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ అవార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, ఆశ కార్యకర్తలు రజిత, రేణుక, అంగన్వాడి టీచర్లు సునీత, సిఏ రేణుక, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు

సీసీఐ పత్తి కొనుగోళ్లకు 31 వరకు గడువు

నవతెలంగాణ-బెజ్జంకి

సీసీఐ అధ్వర్యంలో పత్తి కొనుగోళ్లకు ఈ నెల 31న గడువు పూర్తవుతుందని ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతై బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో పత్తిని పండించిన రైతులు గడువు సమయం ముగిసే వరకు విక్రయించ ఎకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐక్యతకు మారుపేరుగా జర్నలిస్టు క్రీడా పోటీలు..

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:

సమాజంలో తమదైన పాత్ర పోషిస్తూ నిత్యం పని ఒత్తిడిలో నిమగ్నమైన జర్నలిస్టులు సిద్దిపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సిద్దిపేట వర్కింగ్ జర్నలిస్టుల క్రీడా పోటీలు ఐక్యతకు మారుపేరుగా నిలిచాయని సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగాచారి అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గత ఐదు రోజులుగా కొనసాగిన జర్నలిస్టుల క్రీడా పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. క్రికెట్ ఫైనల్ పోటీలో విజయం సాధించిన లెవన్ టైగర్స్, రన్నర్‌గా నిలిచిన విజే కింగ్స్ జట్లకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టగ్ ఆఫ్ వార్‌లో విజయం సాధించిన ఎస్ఎస్ఎస్ జట్టుకు, రన్నర్‌గా నిలిచిన రాయల్ జట్టుకు బహుమతులను అందజేశారు. క్యారం డబుల్ స్లో ప్రథమ స్థానంలో నిలిచిన స్వామి శ్రీకాంత్‌లకు ద్వితీయ స్థానంలో నిలిచిన రంగదాంపల్లి శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డిలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రంగాచారితో పాటు సీనియర్ జర్నలిస్టులు కూతురు రాజిరెడ్డి కత్తుల శ్రీనివాస్ రఘు మజ్జు పాండు అయితే శ్రీనివాస్ రాజు సంజీవరెడ్డి లు మాట్లాడుతూ ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో ప్రశాంతంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని సిద్దిపేట జర్నలిస్టు వ్యవస్థలో మొట్టమొదటిసారిగా జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని ఇకనుండి జర్నలిస్టులకు వార్తలతో పాటు క్రీడలలో కూడా భాగస్వాములు అయ్యేలా ప్రెస్ క్లబ్ తరఫున అన్ని రకాల అందిస్తామన్నారు. అనంతరం క్రికెట్‌లో



మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గెలుచుకున్న కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్, రాజు, స్వామి, ప్రవీణ్ లకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గెలుచుకున్న కరుణాకర్ రెడ్డికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో క్రీడా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, గంగాధంపల్లి శ్రీనివాస్, సతీష్, రాజు, మల్లారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తాం

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి నెల రేషన్ బియ్యం వస్తే తప్ప కడుపు నిండని స్థితిలో నేటికీ ఎంతో మంది దళితులు ఉన్నారని, దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. దళితుల సమస్యల పరిష్కారంతోపాటు దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా తెలంగాణ దళిత పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ దళిత పరిరక్షణ సమితి ఆవిర్భావ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్తలు మోహన్ రెడ్డి, చింతల మల్లేశం యాదవులు పాల్గొని టిడిపిఎస్ లోగోను, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితులందరికీ కార్పొరేటర్ హాస్పిటల్‌లో, స్కూళ్లలో, కళాశాలలో ఉచిత సౌకర్యాలు అందించేలా పోరాటం చేస్తామన్నారు. చట్టసభల్లో దళితులకు 30 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించిన రోజునే తాము ఆవిర్భావ సభ



నిర్వహించామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆధిపత్య కులాల దగ్గర వెట్టిచాకిరి చేస్తున్న దళిత జాతి విముక్తి కోసం టిడిపిఎస్ కృషి చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపిఎస్ నాయకులు సందీప్, సురేష్, బాబు, రమేష్ , రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లిలో డిఎంఎఫ్‌టి, ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను సర్పంచ్ పల్లె సుగుణ సుదర్శన్‌తో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు కూడవెల్లి రామలింగేశ్వరాలయాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో జరగబోవు మాఘమాస జాతరను పురస్కరించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆలయమంతా కలియ తిరుగుతూ కూడవెల్లి ఆలయ చైర్మన్ పూజారి చంద్రం, అర్చకులు సాంకేత శర్మలకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల



కైలాష్, ఉప సర్పంచ్ శ్యామ రవి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ రఘురామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవీందర్, బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య, గొల్ల యాదగిరి, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఆర్థిక అభివృద్ధి



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రభుత్వం అందించే రాయితీ పథకాలతో రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ గత నాలుగు నెలల కిందట మండల పరిధిలోని దౌలాపూర్‌కు రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా 12 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ జరిగిందన్నారు. వాటి పెంపకానికి అవసరమయ్యే మందులను శుక్రవారం పంపిణీ చేశామన్నారు. రైతులు ప్రత్యేక శ్రద్ధతో జీవాలను పెంపొందించుకుంటే ఆర్థికంగా బలపడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి శ్వేత, విఏ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్ రైతులు ఐలయ్య, కరుణాకర్, నవీన్ ఉన్నారు.

మువ్వన్నెల జెండాకు మూడు రంగులు కరువు

ఎంఆర్‌సి కార్యాలయంలో అవమానం



నవతెలంగాణ-అక్కన్నపేట

ఎంతో అట్టహాసంగా నిర్వహించాల్సిన గణతంత్ర దినోత్సవ వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించి జెండా పండుగనే అవమానపరిచిన ఘటన అక్కన్నపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని మండల వనరుల కేంద్రంలో ఏమ్ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండాకు అవమానం జరిగింది. కనీసం జెండాకు మూడు రంగులు కూడా వేయకుండా, కేవలం తెల్లని రంగు వేసిన ఒక బొంగును నాటి జెండాను ఎగరవేశారు. ఇది చూసిన ప్రజలు కనీసం జెండా కలర్ పేపర్లు కూడా ఎంఈఓ కు దొరకలేదా అంటూ ఆశ్చర్యపోతున్నారు. దీనిపై పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా











నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీచైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులు చేసిన సేవలను గుర్తు చేశారు. రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ గాంధీజీ కలలను సాకారం చేశారన్నారు. గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి జరిగిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ కార్యక్రమాల్లో గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పంగా మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఓడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీర, సీనియర్ నాయకులు కాజా విరాసత్ అలి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డ్ కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రవీణ్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు చంద్రశేఖర్ రావు,, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ డి.శంకర్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎవో నాగేందర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డా.దీప, పశువైద్యశాల వద్ద డా.రమేష్,గ్రామ పంచాయతీల వద్ద, సర్పంచులు,యువజన సంఘాల నాయకులు,వివిధ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగరవేశారు. జెండా పండుగ కార్యక్రమంలో ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, సర్పంచ్ భాస్కర్, జెడ్పీహెచ్ఎస్ ప్రదానోపాధ్యాయులు వెంకటేష్, వివిధ గ్రామాల ఎంపీటీసిలు కృష్ణ యాదవ్, గోలి నరేందర్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ జోగినిపల్లి రాజేశ్వరరావు, మునిసిపల్‌లో కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండీ. మహబూబ్ అలీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ సత్యనారాయణ రెడ్డి, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ కృష్ణయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు నేతి నారాయణ గుప్తా, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అసోసియేషన్ అధ్యక్షులు బద్దిపడగ నర్సిరెడ్డి, వివిధ కుల సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, తాండ్ర నవీన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఇన్చార్జి జడ్జి పీ.చందన ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి జెండా వందనం చేశారు. కోర్టు సూపరింటెండెంట్ సుధాకర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పలువురున్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సంజీవ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, రైతు వేదికలో ఏఈఓ సబిహా మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, యువజన సంఘాలు, పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి అంబేద్కర్, ఆయా చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయా కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేసి, జనగణమనను ఆలపించి ఘనంగా వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిమ్రాతరుణమ్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో భోగేశ్వర్, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం తిరుపతి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తిరుపతి, శ్రీఆదర్శ పాఠశాలలో కరస్పాండెంట్ అంజయ్య, కోహెడ గ్రామ పంచాయితి కార్యాలయంలో పేర్యాల నవ్య దెవేందర్‌రావులతో పాటు పలు కులసంఘాలు, కార్యాలయాలలో ఆయా చైర్మన్‌లు, సంఘ అధ్యక్షులు జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. అలాగే విద్యార్థులచే అంబేద్కర్ చౌరస్తా వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్శించాయి. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, నయాబ్ తహసీల్దార్, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గణతంత్ర దినోత్సవాన్ని ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొండపాక సమీకృత మండల కార్యాలయాల భవనం ముందు తహశీల్దార్ చల్లా శ్రీనివాస్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కుకునూరుపల్లి మండల కార్యాలయం ముందు తహశీల్దార్ మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ర్యాగళ్ళ సుగుణ దుర్గయ్య, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, స్థానిక సర్పంచ్ చిట్టి మాధురి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, ఎంపీడీవో రాంరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

టీఎస్‌యుఈఈయు (సీఐటీయూ)లో చేరికలు



నవతెలంగాణ-సిద్దిపేట

ట్రాన్స్కో సంగారెడ్డి ఓఎంసీ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)లో చేరారని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం మధు తెలిపారు. యూనియన్‌లో చేరిన వారికి ఆయన కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించాడు. యూనియన్‌లో చేరిన వారిలో 220 కెవి షిఫ్ట శ్రీనివాస్ రావు, సిబిడి గ్యాంగ్ ఉద్యోగులు బాలాజీ, రవి, అశోక్, నవీన్, ఆనందంలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శంకరయ్య, విష్ణు, జాకీర్, శ్రీకాంత్, సత్యం, గణేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాబాసాహెబ్ బాటలో నడుద్దాం

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెజుగామ గ్రామంలో శుక్రవారం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అండలు/సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, గ్రామ పెద్దలు కళాధర్, సురేందర్,, అంబేద్కర్ యూత్ సభ్యులు, దివాకర్, సాయి కుమార్, కరుణాకర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-దుబ్బాక

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో శుక్రవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లచ్చపేట వార్డుకు చెందిన గాజుల ప్రభాకర్ (42) డ్రైవర్ పని చేస్తున్నాడు. భార్య మంజుల బీడీ కార్మికురాలు. మంజుల సంక్రాంతి పండుగకు రామక్కపేటలోని తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఈ నెల 20న ప్రభాకర్ తమ్ముడు గాజుల రాజు ఫోన్ చేసి ప్రభాకర్ కనబడడం లేదని చెప్పాడు. వెంటనే వచ్చి చుట్టుపక్కలా, బంధువుల ఇళ్లల్లో వెతికినా ప్రభాకర్ ఆచూకీ తెలియలేదు. ప్రభాకర్ నెంబర్ కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుంది. ప్రభాకర్ ఒంటిపై పసుపు రంగు టీ షర్టు, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.గంగరాజు తెలిపారు.

పిల్లలకు నోట్ బుక్స్ అందించిన శివకుమార్

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని నిర్వాసిత గ్రామాలైనటువంటి తెనుగుపల్లి, గుడాటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి జెండా ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు రేషన్ డీలర్ శివకుమార్ బుక్స్, పెన్సిల్లు, పలకలు, ఇతర బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడాటిపల్లి, తెనుగుపల్లి అంగన్వాడి కేంద్రాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, పక్కా భవనం లేక పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా కొత్త కాలనీలో పిల్లలకు ప్రైమరీ స్కూల్ కూడా నిర్మించాలని, స్కూల్ లేకపోవడంతో చాలామంది పిల్లలు బడికి దూరం అవుతున్నారన్నారు. కాబట్టి అధికారులు, నాయకులు స్పందించి వెంటనే అంగన్వాడి, ప్రైమరీ స్కూల్ భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె కుమార్, బైరి చినరాజయ్య, బొడిగ బాలయ్య, బైరి సమ్మయ్య, సుంకరి రాజయ్య, బొడిగ రాజయ్య, మెడవేని స్వరూప, బైరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో శుక్రవారం రెండు అరుదైన ఆపరేషన్‌లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న కామారెడ్డి జిల్లా బీబీపేటకు చెందిన మ్యాదరి లక్ష్మికి ఐదున్నర కిలోల బరువున్న లార్జ్ ఫైబ్రాయిడ్ గడ్డతోపాటు గర్భసంచిని, అలాగే దుబ్బాక మండలం తిమ్మాపూర్‌కు చెందిన పోసన్నగారి (45) పిత్తాశయం నుంచి 250 గ్రాముల బరువు ఉన్న 33 రాళ్ళను శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం వీరిద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌ల ద్వారా ఎలాంటి చికిత్సకైన వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





అంగన్వాడి విద్యార్థులకు పలకల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి అంగన్వాడీ కేంద్రం 2లో శుక్రవారం గ్రామానికి చెందిన పయ్యావుల శ్యామ్ యాదవ్ 30 మంది విద్యార్థులకు పలకల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు పలకలను పంపిణీ చేశామ న్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు తన వంతుగా మరింత సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అంగన్వాడి టీచర్ పద్మ, స్థానిక నాయకులు కనక, మల్లయ్య, పాల్గొన్నారు.

కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధనకై పోరాడాలి

నవతెలంగాణ-చేర్యాల

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు.మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ కొంగరి నారాయణ 17వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన పోరాటంలో కామ్రేడ్ కొంగరి నారాయణ విశిష్ట పాత్ర పోషించాడని తెలిపారు. నాటి దొరలకు, జమీందారులకు, నైజాం రజాకార్ మూకలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాలని పేద ప్రజలకు, వృత్తిదారులకు స్వేచ్ఛ స్వాతంత్రం రావాలని సమసమాజం ఏర్పడాలని పోరు సల్పిన మహా నాయకుడని అన్నారు. పేద ధనిక అంతరాలు పోవాలని పోరాడిన తన ఆశయ సాధన కోసం నేటి ప్రభుత్వాలు, కార్పొరేటు బడా పెట్టుబడిదారులు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలపై, రైతు వ్యతిరేక విధానాలపై, పోరాడాలన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు నయా వెట్టిచాకిరికి గురి అవుతూ అనుచబడుతున్నారని నేడు దేశంలో పేదలకు, కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు మనుగడ లేకుండా పోయిందన్నారు. వీరి సమిష్టి పోరాటాలపై నేటి ప్రభుత్వాలు ఉక్కు పాదంతో అనిచివేస్తున్నయ్యన్నారు. నాటి తరం స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు కామ్రేడ్ కొంగరి నారాయణ స్ఫూర్తితో బలమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ఆధ్వర్యంలో ముస్త్యాల సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో 24 మంది తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడు, జామెట్రికల్ కంపాస్ బాక్స్, నాలుగు నోటుబుక్కులు, రెండు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్, ఎండి ఎజాస్, చంద్రమజుందార్, అర్కాల సూర్యనారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పసిడి కోసం నిండు ప్రాణం తీసిన ఆగంతకుడు

- ఘటన స్థలానికి చేరుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మూడు తులాల పుస్తెలతాడు కోసం ఓ మహిళలను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. ఈ సంఘటన గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, సీపీ అనురాధ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చెన్న శ్యామల (52) తన భర్త చెన్న శ్రీనివాస్ ఇంటి వద్దనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వచ్చింది. అనంతరం తిరిగి ఇంట్లోకి వెళ్లే సమయంలో గుర్తు తెలియని దుండగుడు ఆమెను హత్య చేసేందుకు యత్నించాడు. భర్త ఇంట్లో నిద్రిస్తున్నది గమనించి, బెడ్ రూమ్‌కు బయట నుంచి గడియ పెట్టారు. మృతురాలి ముఖంపై దిండుతో గట్టిగా నొక్కి హత్య చేసేందుకు సిద్ధమయ్యాడు. అదే సమయంలో ఆమె స్పృహ కోల్పోవడంతో మృతురాలిపై ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు, అర తులం చెవి కమ్మలు అపహరించుకుని వెళ్ళాడు. 15 నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చిన మృతురాలు బెడ్ రూమ్ గడియ తీసి, తన భర్త శ్రీనివాస్‌కు విషయాన్ని తెలిపింది. వెంటనే స్థానికుల సహాయంతో ఆమెను గజ్వేల్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ గ్రామంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సంఘటన ఎలా జరిగిందని ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని గజ్వేల్ ఏసిపి ఎం రమేష్, సిఐ జాన్ రెడ్డిలను ఆదేశించారు. కేసును అన్ని కోణాలలో పరిశోధ న చేసి త్వరగా ఛేదించాలని సూచించారు. అప్పటికే గుర్తు తెలియని దుండగుల కోసం జాగిలాలను తెప్పించి పరిశోధన ప్రారంభించారు. ఏదిఏమైనా నిందితులను వదిలే ప్రసక్తి లేదని, త్వరలోనే పట్టుకుంటామన్నారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

మేము అధికారంలో ఉండగా ఎవరిని టార్గెట్ చేయలేదు

- మాజీ మంత్రి హరీష్ రావు



నవ తెలంగాణ-గజ్వేల్

మేము అధికారంలో ఉన్నప్పుడు విచారణలు చేసి ఉంటే ఎన్నో కేసులు పెట్టే వాళ్లమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పార్లమెంటు స్థాయి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలు, ప్రత్యర్థులపై దాడుల గురించి మేము ఆలోచించలేదన్నారు. ప్రజల కష్టాలు ఎలా తీర్చాలన్న విషయంపై తాము ఆలోచించామన్నారు. ప్రతిపక్షాలపై ఎలా బురద జల్లాలి, ప్రజల్లో ఎలా బద్నాం చేయాలన్న విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు ఆయన విమర్శించారు. కాంగ్రెస్ రెచ్చగొట్టినా బీఆర్ఎస్ పార్టీ ట్రాప్‌లో పడదని, ప్రజల పక్షాన ఉండి పోరాడుతామన్నారు. ప్రభుత్వానికి విపక్షాలతో కలిసి పని చేసే తత్వం ఉండాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేలా ఉండాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు మాట్లాడుతున్నారని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ అహంకార పూరిత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. హామీల అమలు గురించి అడిగితే చెప్పుతో కొడతామని ఒకరు, మరొకరు మరో విధంగా అంటున్నారన్నారు. చెప్పిన దాన్ని గుర్తు చేస్తే కాంగ్రెస్ వారు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ తమపై బురద జల్లాలనుకుంటే ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి మాట్లాడే భాష, వ్యవహరిస్తున్న తీరును సమాజం గమనిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాక ముందే నెరవేర్చాలన్నారు. 420 హామీలు ఇచ్చారు. అమలు చేయండి, ఎప్పుడు చేస్తారో చెప్పాలన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాల సీజ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు వాహనాలను పట్టుకుని సీజ్ చేసినట్లు సీఐలు రమేష్, నరేష్‌లు తెలిపారు. సీఐల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా కుంకుమ మిల్లు వద్ద మూడు వాహనాలలో (లారీ, మినీ టిప్పర్, బొలేరో)లతో పాటు, చిన్న కోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ సీఐలు తమ సిబ్బంది, సిసిఎస్ సిబ్బందితో వెళ్లి ఐదు వాహనాలు పట్టుకొని టూ టౌన్, చిన్నకోడూరు పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సీఐలు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచినా, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా చేపడితే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్ ఫోర్స్ అధికారుల (8712667447, 8712667446)లకు, డయల్ 100 లకు సమాచారం అందించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 27 జనవరి 2024 | www.navatelangana.com

భారత రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



భారత రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మిరుదొడ్డి తహసిల్దార్ గోవర్ధన్, ఎస్సై నరేష్. లు అన్నారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎస్ఐ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధనిక పేద అనే భేదం లేకుండా అందరికీ సమానమైన హక్కులు రాజ్యాంగంతోనే సాధ్యమన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు పరచడంతో ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు భారతదేశంలో పొందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిగా జగదీష్

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉత్తమ జిల్లా అధికారిగా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ఎంపికయ్యారు. జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా ఉన్న జగదీష్ శాఖాపరమైన సేవలు అందించడంలో పాటు బీసీ హాస్టల్స్ నిర్వహణ పారదర్శకంగా నడపడంలో సక్సెస్ అయ్యారు. ఆయన సేవలను గుర్తించి ఉత్తమ జిల్లా అధికారిగా ఎంపికయ్యారు. శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ అధికారిగా ఎన్నికైన సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

పో కోదండరాంను కలిసిన టీజేఎస్ నాయకులు

నవతెలంగాణ- గజ్వేల్



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాంను నియమించిన సందర్భంగా హైదరాబాదులో సిద్దిపేట జిల్లా తెలంగాణ జన సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడు స్వామి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ సాధన ధ్యేయంగా పని చేస్తూ, సబ్బండ వర్గాలను ఏకం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీళ్ళు, నిధులు, నియామకాల కోసం జరిగిన పోరాటంలో నిరతరం పోరాటం చేసిన ఉద్యమ రథసారధి కోదండరాంకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు రాష్ట్రము వచ్చిన తర్వాత కూడా అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అక్రమాలను మోసాలను నిరంతరం ప్రజలకు తెలియజేస్తూ ప్రజలలో గ్రామ గ్రామాన తిరిగి చైతన్యాన్ని తీసుకోవచ్చి నిరుద్యోగ యువత తరపున అనునిత్యం పోరాటం చేసిన కోదండరాంకి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీజెఎస్ పార్టీ జిల్లా కోకన్వీనర్ అందే ప్రవీణ్, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు కీసర స్వామి, ప్రశాంత్ పాల్గొన్నారు.

రాచవీడు ఖిల్లాపై ఎగిరిన మువ్వెన్నెల జెండా..

ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
హర్షం వ్యక్తం చేసిన మెదక్ ప్రాంత వాసులు

నవతెలంగాణ-మెదక్



మెదక్ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ నెరవేరింది. పట్టణంలోని రాచవీడు ఖిల్లాపై ఏళ్ల నిరీక్షణ తరువాత మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జాతీయ పతాకాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెదక్ ప్రాంత వాసులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్, మహాత్మ గాంధి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి గణతంత్ర్య దినోత్సవమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావ్, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, గూడూరి అరవింద్, మాజీ కౌన్సిలర్ లు మున్నా, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, బట్టి సులోచన, హరిత, లల్లా, డిజె రితీష్, మైసన్, సంగమేశ్వర్, పరుశురాం, పోచేందర్, భూపతి, జిలకరి రాజలింగం, ఇస్మాయిల్, మంగమోహన్ గౌడ్, చంద్రబోస్, సూపి, జాయ్ ముర్రె, సయ్యద్ మున్నా, మంగరాజు, గాడి రమేశ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

ఎమ్మెల్యే రోహిత్‌ను కోరిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్

నవతెలంగాణ-మెదక్



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ కోరారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే రోహిత్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ప్రజా గొంతుకగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టుల కుటుంబీకులకు ఆసుపత్రుల్లో చికిత్స కోసం ఎల్‌ఓసీలను త్వరితగతిన మంజూరయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కామటి కిషన్, రియాజ్, పంతులు నాగరాజు, సురేందర్ రెడ్డి, సిద్దు, రాజా గౌడ్, సందీప్, వసీం, దుర్గేశ్, రాహుల్, నవీన్ రెడ్డి, రమేష్ గౌడ్, సాయి కృష్ణ, సాయిలు, కృష్ణ, సాయిరాం తదితరులు ఉన్నారు.

ఉన్నత చదువుల కోసం జెడ్పీటీసీ ఆర్థిక సహాయం




నవ తెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం సార వరలక్ష్మి కుమారుడు నరేందర్ గౌడ్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం సర్పంచ్ సాన్వి రమాకాంత్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తన స్వంత డబ్బులు అందిస్తున్న జెడ్పీటీసీ మహేష్ గుప్తను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, రేవ భరత్ రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు సార శేఖర్ గౌడ్, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మోకాళ్ల నవీన్, చింత స్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల వలన మానసిక ప్రశాంతత

నవ తెలంగాణ-మిరుదొడ్డి



ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో అవసరమని మిరుదొడ్డి ఎస్సై నరేష్ అన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో యువకులు వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నరేష్, గుర్రప్ప గారి శేష కుమార్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు సర్పంచ్ కిష్టయ్య , కోఆప్షన్ సభ్యులు హైమద్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, నరేష్, ప్రవీణ్, ప్రతాప్, నవీన్, శ్రీను, రాజు, షాబుద్దీన్, అశోక్ , నిఖిల్ తదితరున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-జగదేవపూర్



మండలం పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన గొల్లపల్లి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామా సహాయ నేస్తం గ్రూప్ తరుపున కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 50 కిలోల బియ్యం, 3 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందించారు. అందించిన వారిలో సంఘము సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-రాయపోల్ : రాయపోల్ మండల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, యువజన సంఘాలు, అంగన్వాడి కేంద్రాలలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రఘుపతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మున్నయ్య, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దివ్య, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఈవో ప్రశాంత్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం దుర్గాప్రసాద్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మహారాజ్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాజిరెడ్డి, బీజేపీ కార్యాలయం వద్ద రాజు గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డిలు జాతీయ పతాకావిష్కరణ కావించారు. కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ సుగంధాలత, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, అంగన్వాడీ కేంద్రాల వద్ద పద్మ, ఆగమ్మ, సంతోష, అంబేద్కర్ సేవాసమితి స్వామి, ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, వివో కార్యలయం వద్ద వివోఏ నర్సింలు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్ సేవలు ఈ దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. ప్రపంచాన్ని మార్చే ఆయుధం చదువు ఒక్కటేనన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలు సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులకు ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి బహుమతులు ప్రధానం మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, ఆర్ఐ భాను ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఉప సర్పంచ్ సత్తమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి,రంగారెడ్డి, రాజు గౌడ్, వార్డు సభ్యులు నరేష్, స్వామి,కృష్టారెడ్డి,నవీన్ గౌడ్,మురళి, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొమురవెల్లి

75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, మల్లన్న దేవాలయ కార్యాలయ జాతీయ జండాను ఆవిష్కరించారు. మల్లికార్జున స్వామి దేవాలయ కార్యాలయంలో ఈఓ బాలాజీ, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కీర్తన, పోలీసు స్టేషన్లో ఎస్ఐ నాగరాజు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు నిర్వహించారు. 75వ గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, మార్కెట్ ,పిఏసీఎస్ చైర్మన్ లు, గ్రామలల్లో సర్పంచ్ లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో ఆకర్షించిన విద్యార్థిని

నవ తెలంగాణ- గజ్వేల్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాలిగామ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో భారతమాత వేషధారణ ధరించినా ఎల్కంటి సౌమ్య అందరిని ఆకర్షించింది. ప్రతి వాడాలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో..

గజ్వేల్ పట్టణంలోని 75 వ గణతంత్ర దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, రామ్ రెడ్డి బెజగామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, పిడ్డెడ్ వెంకట్ రెడ్డి గులాం హైదర్ ఇక్బాల్ కొన్నే రాజు రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గాడిపల్లి శ్రీనివాస్, వేణుపిడిచేడ్ బత్తిని నరేష్, మైస విజయ్, నరసింహారెడ్డి వెంకట్ గౌడ్, మల్లికార్జున చారి, ప్రగతి కాలేజీ విద్యార్థి, విద్యార్థునులు, గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక : 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను శుక్రవారం ఏఎంసీ చైర్‌పర్సన్ చింతల జ్యోతి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, డైరెక్టర్లు వెంకట స్వామి గౌడ్, బోడోల్ల దేవరాజ్, ఆఫీస్ ఇంచార్జ్ పరమేశ్వర్, సిబ్బంది గణేష్ పలువురున్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డితో కలిసి ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ ఆవిష్కరించారు. ఎంపీటీసీ ఎల్.రాంరెడ్డి, ఎంపీఓ నరేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్యామల, సిబ్బంది, ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- నిజాం పేట : ప్రాథమిక పాఠశాల చల్మెడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల విద్యార్థులు వివిధ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. శ్రీరామునిగా, వేణు తెలంగాణ తల్లిగా లహరి , భరతమాతగా సమీక్ష అంబేద్కర్‌గా ప్రేమ్ కుమార్, చాచా నెహ్రూగా భారత్ తేజ , భగత్ సింగ్ గా వేణు, సోల్జర్‌గా జతిన్ గౌడ్, వేషధారణ వేశారు. ఆట పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ బాల్ రెడ్డి, బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మోహన్, మమత, నవీన్ రత్నాకర్ , శ్రీనివాస్‌లు ఉన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : 75గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, గ్రామపంచాయతీ ఐకెపి కార్యాలయం ముందు సర్పంచ్ బానరసింలు మహేష్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. అదే విధంగా అల్వాల కూడలిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బాల నరసింహులు మాట్లాడుతూ విద్యార్థులు సర్వతోముఖ అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ- గజ్వేల్ : భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ మండల పార్టీ అధ్వర్యంలో ఉప్పల మధుసూధన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంజల అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ నాయకులు డాక్టర్ నరేష్ బాబు, సిల్వర్ జనార్ధన్, నాగు ముదిరాజ్, నాయిని సందీప్, పంబాల శివ, మైస విజయ, ఢిల్లీ నవీన్, ప్రశాంత్ అరవింద్, మహిళ నాయకులు కుంకుమ రాణి, సుమతి, నీరజ, మమత ,సరిత, అఖిల పాల్గొన్నారు.















ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు







నవతెలంగాణ-మనోహరాబాద్

ఉత్తమ కార్యదర్శిగా రామాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిని అవార్డు వరించింది. గ్రామంలో చేపట్టిన పారిశుద్య కార్యక్రమాలతో ప్రభాకర్‌రెడ్డిని ఉత్తమ కార్యదర్శిగా ఎంపికచేశారు. కాగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, ఎస్‌పి బాలస్వామి, డీపీవోలచేతుల మీదుగా ఉత్తమ కార్యదర్శి అవార్డు ప్రశంసా పత్రాన్ని ప్రభాకర్‌రెడ్డి అందుకున్నారు. అలాగే తూప్రాన్ మండల వ్యవసాయ శాఖ ఏఈవో సంతోష్‌కుమార్ మండలంలోని రైతులకు ఉత్తమ సేవలందించినందుకుగాను సంతోష్‌కు ఉత్తమ ఏఈవో అవార్డు దక్కింది. మెదక్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, ఎస్‌పి బాలస్వామి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చేతుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

నవ తెలంగాణ-నిజాంపేట

75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా నిజాంపేట్ మండల డేటా ఎంట్రీ ఆపరేటర్ జె. శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు. పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ విభాగంలో ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా అవార్డ్ లభించింది. అవార్డ్ వచ్చినందుకు శ్రీనివాస్‌కు మండల ఎంపీపీ సిద్ధిరాములు, ఎంపిడివో జగదీశ్వర్ చారీ, ఎంపిఓ రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివో కార్యలయం సిబ్బంది అభినందనలు ఆలిపారు.

కొత్తపేటలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండలంలోనే కొత్తపేట గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతోందని, గ్రామాభివృద్ధికి సర్పంచ్ రేవ సాన్వి రమాకాంత్ రెడ్డి నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. రూ.75 లక్షల ప్రభుత్వ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సర్పంచ్ సాన్వి రమాకాంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీతరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఒక మంచి నాయకున్ని ఎన్నుకుంటేనే గ్రామం పరిపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని, దానికి నిదర్శనం కొత్తపేట గ్రామమేనన్నారు. కొత్తపేటలో మినీ పంక్షన్ హాలు, ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణానికి, బతుకమ్మ ఘాట్ నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులందరికి ఏక కాలంలో రైతుబంధు డబ్బులు వచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు రైతుబంధు కోసం నెలల పాటు ఎదిరి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గత కేసీఆర్ ప్రభుత్వం అధిక నిధులను కేటాయించిందని, కొత్తపేట గ్రామభివృద్ధికి కృషి చేస్తున్న రమాకాంత్ రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి, కొత్తపేట యాదగౌడ్, మర్రి మహేందర్ రెడ్డి,పవన్ గుప్త, రేవ భరత్ రెడ్డి, మన్నెగల్ల సత్యనారాయణ, చింత స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు సార శేఖర్ గౌడ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాండం తొలుచు పురుగు నివారణ చేపట్టాలి

నవతెలంగాణ-కొండపాక : ప్రస్తుత యాసంగి వరి సాగులో డిసెంబర్ జనవరి మొదటి వారంలో నాట్లు వేసిన చేలల్లో కాండం తులసి పురుగు ఉధృతి విపరీతంగా ఉందని దాని నివారణ చర్యలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని రైతులకు సూచించారు. దీనికి తోడుగా తేలికపాటి నేలల్లో జింక్ సూక్ష్మదాతు పోషక లోపాలు కూడా గమనించడం జరుగుతుందని, రైతులు తక్షణమే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు అందుకోసం క్లోరాంత్రినిలిప్రోల్ 60 ఎంఎల్ మందుతో పాటు 200 జెనెత్రాతో కలుపుకొని లేదా 400గ్రాముల కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8 నుంచి 10పంపులు కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-కొమురవెల్లి



విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని ఐనాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వుల్లంపల్లి సాయిలు రోజులాగే పశువుల కొట్టంలో గురువారం సాయంత్రం అవును కట్టేసి మేత వేసి ఇంటికి వెళ్ళానని మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికి ఆవు మృతి చెంది ఉందని పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో షాక్ తగిలి చనిపోయినట్టు గుర్తించామని తెలిపారు. ఆవు సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని ఆవు చనిపోవడంతో ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వం తరపున ఆదుకోవాలన్నారు

ముగిసిన శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాలు



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామాల్లో గత మూడు రోజుల నుంచి అంగరంగ వైభవంగా సాగిన శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ముగిసాయి. ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా చివరోజు ఆలయ నిర్మాణ దాత వాల్దస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితులు హరి ప్రసాద్ శర్మ వేదమంత్రాల మధ్య ఘనంగా రథోత్స కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవానికి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రథోత్స కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా సాగిన ఈ ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొంది మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండి దైవ మార్గంలో నడవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ములుగు



ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని బహిలింపుర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్ అండ్ ఆర్ కాలనీ బహిలింపుర్ గ్రామానికి చెందిన గువ్వ నరేష్ గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడు. మృతుడికి 9 సంవత్సరాల క్రితం క్షీరసాగరకు చెందిన లతతో వివాహం జరిగింది. వారికి ముగ్గురు సంతానం. వారికి సంసార విషయంలో చిన్న చిన్న గొడవలు జరుగుతుండేవి అని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య లతపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు

నవతెలంగాణ-గజ్వేల్



మండలంలోని కొలుగురు గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించి శ్యామల ఇంట్లో బంగారాన్ని దొంగలించారు. అదే క్రమంలో గుర్తుతెలియని దుండగులు చెన్న శ్యామలను హత్య చేసి దొంగలు పరారయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి శ్యామల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. శ్యామలను హత్య చేసిన దొంగలను పోలీసు వారు తొందరగా పట్టుకొని వారికి చట్టపరమైన కఠినమైన శిక్షణ విధించాలన్నారు. ఎత్తుకెళ్లిన బంగారాన్ని రికవరీ చేసి శ్యామల కుటుంబ సభ్యులకు అప్పగించాలని పోలీసులను కోరారు. వారి వెంట గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కొల్గురు ఎంపీటీసీ జ్యోతి స్వామి, తదితరులున్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్‌కు పారిశుధ్య విభాగంలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా బొల్లారం మున్సిపల్ విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కు ఉత్తమ సేవా అవార్డు దక్కింది. కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రసంశా పత్రాన్ని వినోద్ అందుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.. కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంశా పత్రాన్ని అందుకోవడం తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు.



పుల్కల్ : పుల్కల్ మండల విద్యాధికారికి ఉత్తమ సేవా అవార్డు దక్కింది. సదాశివపేట, పుల్కల్, చౌటక ూర్ ఈ మూడు మండలాలకు అంజయ్య ఒకరే విద్యాధికారిగా ఉన్నప్పటికీ.. అనునిత్యం అన్ని మండ లాలు తిరుగుతూ విద్యాబోధన కోసం ఎంతగానో కృషిచేశారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించి వారికి కావాల్సిన పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది. ఈ మేరకు సంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ విద్యాధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు.



జహీరాబాద్ : అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన తూముకుంట సర్పంచ్ రాజు, గోవిందూర్ సర్పంచ్ రాజులకు సుపరిపాలన విభాగంలో ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికెట్ లభించింది. ఈ సర్టిఫికెట్ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా తూముకుంట సర్పంచ్ కర్నే రాజు, కార్యదర్శి బీరప్ప, గోవిందూర్ సర్పంచ్ రాజు, పంచాయితీ కార్యదర్శి దత్తారెడ్డిలు అందుకున్నారు.

విద్యార్థులకు లంచ్ బాక్సులు బహుమతులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇటీవలే ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన 300 మంది విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా లంచ్ బాక్స్‌లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ బహుకరించారు.

సంగారెడ్డిలో బీజేపీ నియోజవర్గ స్థాయి కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి పులిమామిడి రాజు ఆధ్వర్యంలో బీజేపీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారం భించారు. తదనంతరం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల భాగంగా జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, జిల్లా బీజేపీ ప్రధా న కార్యదర్శి ఓదెల మాణిక్ రావ్, రాజశేఖర్, రాష్ట్ర నాయకులు కొండా పురం జగన్, వేణు మాధవ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కోవూరి సంగమేశ్వర్, తోట చంద్ర శేఖర్, విష్ణు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని మర్రిముస్త్యాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి అధ్యక్షతన ముఖ్య అతిథులు సర్పంచ్ పద్మా కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కీర్తన కిషన్, మేధావులు, రిటైర్డ్ ఎంఈఓ గాలిరెడ్డి, నాయకులు ఈ సమావేశానికి హాజరై అంగరంగ వైభవంగా వేడుకలు జరిపారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నదని ఎంపీపీ కీర్తన కొనియాడారు. పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్, బాలబాలికలకు మరుగుదొడ్లను తన సొంత నిధులతో సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక 2023- 24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక జీపీఏ సంపాదించిన వారికి ప్రథమ బహుమతిగా రూ.5000, ద్వితీయ బహుమతిగా రూ.2016 అందజేస్తామన్నారు.1999- 2000 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు కూడా.. ప్రతీయేడు విద్యార్థులకు గేమ్స్‌కు సంబంధించిన ఖర్చులను భరిస్తామన్నారు. వారికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవి ఉపాధ్యాయులు అంజయ్య,భూపతిరెడ్డి, ప్రమోదిని, విజయలక్ష్మి, చింతల కనకయ్య,శారద ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలకు రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తా

- 100శాతం రిజల్ట్ తీసుకొస్తే మరో ఐదు లక్షలు..
- అన్యువల్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.5లక్షలను తన బడ్జెట్ నుంచి ఇస్తానని.. 100శాతం రిజల్ట్ తెస్తే మరో అయిదు లక్షలు ఇస్తానని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవం, అన్యువల్ డే కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని.. సమాజానికి సేవ చేయాలన్నారు. అంతేకాకుండా మంచి క్రమశిక్షణ ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నారాయణఖేడ్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లు తరయారు కావాలని ఆకాంక్షించారు. తాను ఎమ్మెల్యే అవడానికి ఎంతో కష్టపడ్డానన్నారు. తాను విద్యార్థి దశలో అన్ని సబ్జెక్టులో ఫస్ట్ ఉండే వాడినని.. గణితంలో మాత్రం తక్కువ మార్కులు వచ్చేవన్నారు. తన తండ్రి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా అయ్యారని.. తన కష్టం ద్వారానే తాను కూడా ఎమ్మెల్యే అయినట్టు చెప్పారు. తాను ఏ పని చేసినా తన తండ్రి విమర్శించేవాడని.. అయినా తాను బాధపడలేదన్నారు. అయితే తతను మెచ్చుకుంటే అక్కడే ఆగిపోతాడని.. లేకపోతే ఇంకాస్త ముందుకు వెళ్తాడనే ఉద్దేశంతోనే మెచ్చుకోవట్లేదని తల్లికి చెప్పేవాడన్నారు. అలా తండ్రి తనకు అన్ని విషయాల్లో పట్టు పెరిగేలా చేశాడన్నారు. కాగా ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ కోసం తన బడ్జెట్ నుంచి ఐదు లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. 100శాతం రిజల్ట్ తెస్తే మరో ఐదు లక్షలు ఇస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, ఉప ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్, వివేకానంద కౌన్సిలర్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, వినోద్ పటేల్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, శ్రీకాంత్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం, జిన్నారం



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పరిశ్రమల సహకారం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామ పరిధిలోని జీఎంఆర్ కాలనీలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పటాన్చెరు నుండి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శుభ సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతన పరిశ్రమల ఏర్పాటు మూలంగా నూతన ఉద్యోగాలు ఏర్పడడంతో పాటు సమీప గ్రామాలలో స్థిర నివాసాలు ఏర్పరచు కుంటున్నారన్నారు. ఇందుకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి న్యూ ల్యాండ్ పరిశ్రమ అందిస్తున్న సహకారం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ చిట్ల సత్యానా రాయణ, ఎంపీటీసీ భార్గవ్, న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు డీవీ రెడ్డి, రామకృష్ణ, రవి, కృష్ణ మోహన్, సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, గద్దె నరసింహ, ఉప సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టోర్నమెంట్ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఉజ్వల్ రెడ్డి టెన్నిస్, క్రికెట్ టోర్నమెంట్‌ను యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. గంగ్వార్‌లో ఉజ్వల్ రెడ్డి టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణరెడ్డి, ఉజ్వల్ రెడ్డి వారి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. యువకులు నారాయణరెడ్డి, ఉజ్వల రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్



రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకుల కోసం ఈ టోర్నమెంటు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. కాగా టోర్నమెంట్‌లో భాగంగా మొదటి మెటల్‌కుంట-రాఘవపూర్ జట్లు క్రికెట్ పోటీలో తలపడ్డారు. క్రికెట్‌లో విన్నర్‌కు రూ.51000, రన్నర్‌కు రూ.31,000 నగదు బహుమతి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, ఉగేలి రాములు, భాస్కర్, శంకర్ పటేల్, సిద్ధి లింగయ్య స్వామి, మెటల్ కుంట విలాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సామెల్, బల్వంత్‌రెడ్డి, విట్టల్, వెంకటేశం, జగనాథ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, ఆర్గనైజర్లు జీవన్ రెడ్డి, సందీప్‌రెడ్డి, జగనాథ్ రెడ్డి, పాండు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హీర ఫౌండేషన్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

చిన్నపిల్లల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు హీర ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. స్థానిక హీర ఫౌండేషన్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలకు చిన్న తరగతుల నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని నేర్పించడం ఎంతో మంచి పరిణామ మన్నారు. హీర ఫౌండేషన్ వారు సేవా దృక్పథంతో పాఠశాలలను నిర్వహిస్తూ ఈ విధమైన కార్యక్రమాలను చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వాహణకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.నిర్వాహకులు సూబుర్ హాసిమిని అభినందించారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి

గీతం గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రొవీసీ పిలుపు

నవతెలంగాణ-పటాన్‌చెరు



భారతదేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా తమవంతు సహకారాన్ని అందించాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గాంధీజీ విగ్రహం ఎదుట 75వ గణతంత్ర ముువ్వన్నెల జెండా ఎగురవేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికసిత భారత్ లక్ష్యంగా మన ప్రధాని చేస్తున్న కృషి, దార్శనికతను ప్రజల సహకారం తోడయితే మన దేశాన్ని మంచి ఆవాస ప్రదేశం మార్చవచ్చున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ నిబద్ధతను చాటుతూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.తొలుత, జాతీయ గీతాలాపనతో ప్రారంభమైన కార్యక్రమం, చినర్లో విద్యార్థుల దేశభక్తి గేయాలు, పాటలతో గీతం ప్రాంగణమంతా ప్రతిధ్వనించడమే గాక ఐక్యతా స్ఫూర్తిని చాటింది. విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృ త్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మరో విద్యార్థిని హన్సిక ఆలపించిన దేశభక్తి గేయం అందరి మన్ననలను చూరగొంది. ఎన్సీసీ క్యాడెట్లు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది చేసిన కవాతు గణతంత్ర శోభను మరింత పెంచింది. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, సహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రెండోరోజు శంషాబాద్ నుంచి తిరుమలకి పాదయాత్ర

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

తిరుమల తిరుపతి దేవస్థానానికి బొల్లారం నుంచి బయలుదేరిన పాదయాత్ర బృందం మొదటి రోజు శంషాబాద్ కు చేరుకుంది. రెండో రోజు శంషాబాద్ నుంచి పాదయాత్ర కొనసాగుతోందని పాదయాత్ర బృందం తెలిపింది.